PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 294 | విజయవాడ, శనివారం 27 మే 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 27 May 2023 | Rs

రూ.6,756.92 కోట్ల విద్యుత్ బకాయిలు ఇప్పించండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జగన్ భేటీ

• లోపలి పేజీలో..•

రాష్ట్రపతిని విస్మరించడం రాజ్యాంగ వ్యతిరేకం

అదానీపై జెపిసి వేయాల్సిందే

రాజదండం వాడటం ఫాసిస్టు చర్య

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవం చేసే విషయంలో రాష్ట్రపతిని విస్మరించడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఉభయసభలకు అధిపతి రాష్ట్రపతి తప్ప ప్రధాన మంత్రి కాదన్నారు. రాష్ట్రపతిని విస్మరించి నూతన పార్లమెంటు భవనాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించడం తగదన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా దేశంలోని 19 రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించాయని తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఎంబివికెలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 79లో పార్లమెంటులోని ఉభయ సభలను నడిపించేది రాష్ట్రపతే అని స్పష్టంగా రాసుకున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి పార్లమెంటుకు కూడా నాయకుడు కాదు అనేది తెలుసుకోవాలన్నారు. కేవలం అధికార పార్టీకి నాయకుడు మాత్రమేనని అన్నారు. ప్రతిపక్షానికి కూడా కేబినెట్ మంత్రి హోదాతో ఒక నాయకుడు వుంటారన్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులు చట్టరూపం దాల్చాలంటే రాష్ట్రపతి ఆమోదం వుండాల్సిందేనని ఈ అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ప్రభుత్వం పార్లమెంటుకు జవాబుదారీ అయితే, ఎంపిలు ప్రజలకు జవాబుదారీగా వుంటారని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రారంభోత్సవాలు చేశారని చెప్పే బిజెపి నాయకులు ఇపుడు పార్లమెంటులో క్యాంటిన్ వంటివి ప్రారంభోత్సవం చేసుకోవచ్చన్నారు. రాజ్యాంగ అధిపతిని అగౌరపరిచే చర్యలను అందరూ ఖండించాలని కోరారు.

ఎంఎ బేబి, వి శ్రీనివాసరావుతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

రాజదండం చేతబట్టడం ఫాసిస్టు చర్య

ప్రధాని నరేంద్ర మోడీ రాజదండంను చేతబట్టడం పూర్తి ఫాసిస్టు చర్య అని అన్నారు. రాజరిక వ్యవస్థలో అధికారం దేవుడు ఇచ్చాడనేందుకు గుర్తుగా మతగురువులు రాజదండాన్ని రాజుకు ఇచ్చేవారని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో రాజదండం ఎలా వాడుతారని అన్నారు. నాడు స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో చాలామంది రాజులు ప్రధాని నెహ్రూకు బహుమతులు ఇచ్చారని, అందులో భాగంగానే చోళరాజవంశీయులు రాజదండాన్ని నెహ్రూకు ఇచ్చారని తెలిపారు. తనకు ప్రజలు అధికారం ఇచ్చారు తప్ప దేవుడుకాదని, రాజు ఇచ్చిన రాజదండాన్ని అలహాబాద్‌లోని మ్యూజియంలో పెట్టించారని అన్నారు. ఇపుడు మోడీ అధికారం దేవుడు ఇచ్చాడని చాటుకునేందుకు మళ్లీ రాజదండం చేతబట్టడం సరికాదన్నారు. హిందూరాజ్యంను పునర్నిర్మించాలనే కుట్రలో భాగంగానే రాజదండాన్ని తెరపైకి తెచ్చారన్నారు.

అదానీ వ్యవహారంపై జెపిసి తప్ప మరో మార్గం లేదు

అదానీ కుంభకోణాల విషయంలో ప్రధాని సమాధానం చెప్పకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. లక్షల కోట్ల ప్రజాధనం ఎస్‌బిఐ, ఎల్ఐసి ద్వారా అదానీకి కట్టబెట్టారని విమర్శించారు. సుప్రీంకోర్టు వేసిన కమిటీకి సెబి ఆధారాలు ఇవ్వాల్సి వుండగా, సెబి అధికారాలపై మోడీ కోత పెట్టారని, అలాంటప్పుడు ఎలా ఆధారాలు వస్తాయని ప్రశ్నించారు. అధికారాలు లేని సెబిని అడ్డంపెట్టుకుని మిగతా 2లో

సామాజిక రాజధాని

అమరావతిలో అందరికీ ప్రాతినిధ్యం • జులై 8 నుంచి ఇళ్ల నిర్మాణం

ఆర్ 5 జోన్ ఇళ్ల స్థలాల పంపిణీ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి ఆర్ 5 జోన్‌లో పేదలకు ఇచ్చిన స్థలాల్లో జులై 8వ తేదీ నుంచి ఇళ్ల నిర్మాణం చేపడతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో శుక్రవారం 50,793 మంది పేదలకు ఆయన ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి రోజైన జులై 8న ఇళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల నుంచి మూడు ఆప్షన్లను గృహ నిర్మాణ శాఖాధికారులు తీసుకుంటారని తెలిపారు. అమరావతిలో అన్ని సామాజిక తరగతుల వారికీ ప్రాతినిధ్యం కల్పిస్తామని, రాజధాని అమరావతి ఇకమీదట సామాజిక రాజధానిగా మారనుందని అన్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తే మురికివాడలు వస్తాయని, సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని టిడిపి నాయకులు తప్పుడు ప్రచారం చేసి ఇళ్ల పట్టాలు ఇవ్వనీయకుండా మూడేళ్ళుగా అడ్డుకున్నారని విమర్శించారు. ఒక్కో పేద మహిళకు తాను రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన స్థలాన్ని ఇస్తున్నానని తెలిపారు. మొత్తం 25 లేఅవుట్లలో 50,793 మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు. ఇవి కేవలం ఇళ్ల పట్టాలు మాత్రమే కాదు సామాజిక న్యాయ పత్రాలు కూడా అని సిఎం వ్యాఖ్యానించారు. రాజధానిలో పేదలకు ఇళ్ల నిర్మాణంతోపాటు అదే ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రం, విలేజి క్లినిక్, డిజిటల్ లైబ్రరీ, ప్రాథమిక పాఠశాల, పార్కులతోపాటు అన్ని మౌలిక సదుపాయాలూ కల్పిస్తామన్నారు. రాజధాని ప్రాంతంలో నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం వెంకటపాలెం సభలోనే పంపిణీ చేశారు. వాటిని తానే కట్టించానని చంద్రబాబు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కేవలం స్లాబులు వేసి వదిలేస్తే పేదలు ఉంటారా? మౌలిక సదుపాయాలు కల్పించని చంద్రబాబుకు టిడ్కో ఇళ్ల గురించి మాట్లాడే హక్కు ఉందా? అని ప్రశ్నించారు. తాము రూ.245 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. 300 అడుగుల ఇంటికి రూ.3 లక్షల రుణం ఇచ్చి నెలకు రూ.3 వేలు చొప్పున 20 సంవత్సరాలు కట్టాలంటూ చంద్రబాబు సర్కార్ నిర్ణయిస్తే, తాను మౌలిక సదుపాయాలు కల్పించి ఒక్క రూపాయికే పేదలకు టిడ్కో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తున్నామన్నారు. నాలుగేళ్లలో రూ.2.11 లక్షల కోట్ల పేదల ఖాతాల్లో వివిధ పథకాల (డిబిటి) ద్వారా జమ చేశానని తెలిపారు. నాన్ డిబిటిలో ఇతర సంక్షేమ పథకాల ద్వారా మరో రూ.89 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మొత్తంగా రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలిస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని కొందరు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, జోగి రమేష్, అంబటి రాంబాబు, విడదల రజని, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న సిఎం జగన్, వేదిక ఆళ్ల రామకృష్ణ, విడదల రజనీ తదితరులు

నిరసనల హోరు

తుళ్లూరు రైతు దీక్షా శిబిరం వద్ద రోడ్డు పై రైతుల బైఠాయింపు.. నల్ల రిబ్బన్లు కట్టుకొని, బెలూన్లు ఎగుర వేస్తూ నిరసన

• లోపలి పేజీలో..•

ఆరోగ్యసూచీలో కేరళ టాప్

2, 3 స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ

చిట్ట చివరిస్థానాల్లో బీహార్, యుపి

న్యూఢిల్లీ : నీతి ఆయోగ్ 2020-21 వార్షిక ఆరోగ్య సూచీలో కేరళ అగ్రస్థానంలో నిలిచింది. కరోనా దేశాన్ని అల్లకల్లోలం చేసిన ఆ సంవత్సరంలో అక్కడి వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం దానికి ఎదురొడ్డి పోరాడి ప్రజల ప్రాణాలను కాపాడి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంది. అప్పటి కేరళ ఆరోగ్యశాఖ మంత్రి శైలజ టీచర్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించింది. గత కొన్నేళ్లుగా వరుసగా అగ్రస్థానంలో నిలిచిన కేరళ 2020-21లో కూడా పెద్ద రాష్ట్రాల విభాగంలో తొలి స్థానంలో నిలిచింది. తమిళనాడు, తెలంగాణ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. చిన్న రాష్ట్రాల విభాగంలో త్రిపుర మొదటి స్థానంలో ఉండగా, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఢిల్లీ దిగువకు పడిపోయిందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్తా కథనం తెలిపింది. 2017లో, నీతి ఆయోగ్ 24 ఆరోగ్య సూచీలతో కూడిన మిశ్రమ స్కోరింగ్ పద్ధతిని ఉపయోగించి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆరోగ్య సూచీని లెక్కించింది. ఇది కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రపంచ బ్యాంకు సహకారంతో చేపట్టింది. ఈ సూచీ నివేదికల పరంపరలో ఇది అయిదవది. డిసెంబర్ 2022లో విడుదల చేయాల్సిన గణాంకాలను నీతి ఆయోగ్ అధికారికంగా ఇంకా బయటపెట్టలేదు.

నీతి ఆయోగ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సంవత్సరానికి సంబంధించిన పురోగతి, మొత్తం పనితీరు ఆధారంగా ర్యాంక్ చేస్తుంది. 19 పెద్ద రాష్ట్రాలు, 8 చిన్న రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ర్యాంకులు నిర్ణయించబడతాయి. 19 అతిపెద్ద రాష్ట్రాల జాబితాలో కేరళ, తమిళనాడు, తెలంగాణ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. ఉత్తరప్రదేశ్ (18), బీహార్ (19) అట్టడుగున ఉన్నాయి. చిన్న రాష్ట్రాల్లో త్రిపుర, సిక్కిం, గోవా మొదటి స్థానంలో ఉండగా, మణిపూర్ చివరి స్థానానికి పడిపోయింది. కేంద్రపాలిత ప్రాంతాల్లో లక్షద్వీప్ మొదటి స్థానంలో ఉంది. అంతకుముందు సంవత్సరాల్లో కూడా కేరళ అగ్రస్థానంలో నిలిచింది.

దళితులకు 'ఉపాధి' పనులే ఆసరా!

- సమగ్రంగా అమలు కాని చట్టం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు

2

సత్యేంద్రజైన్‌కు మధ్యంతర బెయిల్

5

4న కేరళకు రుతుపవనాలు

న్యూఢిల్లీ : దేశంలోకి ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జూన్ 4 నాటికి కేరళకు రుతుపవనాలు వస్తాయని తాజా అంచనాలో భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ ఈ ఏడాది రుతుపవనాలు సాధారణంగానే ఉండే అవకాశం ఉందని ఐఎండి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. జూన్ 1 కంటే ముందుగా రుతుపవనాలు వస్తాయని భావించడం లేదని వివరించింది. వాయువ్య భారతదేశంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. గతవారంలో జూన్ 3 నాటికి కేరళకు రుతుపవనాలు చేరుకుంటాయని ఐఎండి అంచనా వేసింది. సాధారణంగా జూన్ 1 నాటికి కేరళకు నైరుతి రుతుపవనాలు చేరుకుంటాయి. గత ఏడాది ఐఎండి అంచనా వేసిన దానికంటే రెండు రోజులు ఆలస్యంగా మే 29 నాటికి కేరళకు రుతుపవనాలు చేరుకున్నాయి.

అవినాష్ బెయిల్‌పై సుదీర్ఘ విచారణ

- నేటికి వాయిదా

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. వేసవి సెలవుల ప్రత్యేక బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ సుమారు ఏడు గంటలసేపు విచారణ జరిపారు. అవినాష్ రెడ్డి తరుపున సీనియర్ న్యాయవాది ఉమామహేశ్వరరావు, వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత తరుపున రవిచంద్ వాదనలు వినిపించారు. అప్పటికే కోర్టు సమయం ముగియడంతో శనివారం ఉదయం 10.30 గంటలకు సిబిఐ వాదనలు వింటామంటూ న్యాయమూర్తి తదుపరి విచారణను వాయిదా వేశారు.

దీనికి ముందు అవినాష్ తరుపు న్యాయవాది ఉమామహేశ్వరరావు వాదనలు వినిపిస్తూ, 'ఎంతో నమ్మకంతో ఈ కేసు విచారణను కోర్టు సిబిఐకి అప్పగించింది. దాన్ని సిబిఐ నిలుపుకోలేకపోయింది. 2020 నుండి సిబిఐ దర్యాప్తు చేస్తూనే ఉంది. అనుమానితులందరూ వైసిపికి చెందిన వారే. ఒకే పార్టీలో ఉన్నప్పుడు ఫోన్ కాల్స్ సర్వసాధారణం. వీటిని ఆధారంగా చూపించి అవినాష్‌రెడ్డిని కేసులో ఇరికించాలని చూస్తున్నారు. ఈ కేసులో 2020 సెప్టెంబర్ తొమ్మిదిన సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2019 మార్చి 28న గంగిరెడ్డిని అరెస్ట్ చేసింది. 2021 జూన్ పదిన ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. తర్వాత సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దస్తగిరిలను సిబిఐ అరెస్ట్ చేసింది. ఈ నలుగురు నిందితులు వివేకాను హత్య చేశారు. వివేకా మృతి చెందిన రోజే ఐపిసి 201 కింద కేసు నమోదైంది. కానీ, సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో 201 సెక్షన్ లేదు. దస్తగిరికి ముందస్తు బెయిల్‌కు సిబిఐ ఎలాంటి అభ్యంతరమూ చెప్పలేదు' అని పేర్కొన్నారు. సునీత తరుపు న్యాయవాది రవిచంద్ వాదనలు వినిపిస్తూ, 'వివేకా హత్యకు గురైతే గుండెపోటుతో చనిపోయాడని, రక్తపు వాంతులతో మృతి చెందాడని ఎలా చెప్పారు. ఇందులో కుట్ర దాగి ఉంది. గంగిరెడ్డి హాస్పిటల్ నుండి వచ్చిన రాజారెడ్డి... వివేకాకు కుట్లు వేశారు. ఈ ప్రక్రియ జరిగేటప్పుడు అవినాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, శంకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు అక్కడే ఉన్నారు. అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు ఇచ్చినప్పుడల్లా తప్పించుకుంటున్నారు. అవినాష్ తల్లి చికిత్స పొందుతున్న విశ్వభారతి ఆస్పత్రిలోకి ఎవరినీ వెళ్లనీయకుండా ఆస్పత్రి ముందు అవినాష్ అనుచరులు టెంట్ వేసుకొని కూర్చున్నారు. అవినాష్‌రెడ్డి ప్రభావిత వ్యక్తి అని చెప్పడానికి కర్నూలు హాస్పిటల్ ఘటన ఒక ఉదాహరణ' అని న్యాయమూర్తికి వివరించారు. వివేకానందరెడ్డి ఇంటి వాచ్‌మెన్ రంగన్న మిగతా 2లో

నేటి నుంచి 'మహానాడు'

- నేడు ప్రతినిధుల సభ, రేపు బహిరంగ సభ
- సంక్షేమంపై ప్రధాన చర్చ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

టిడిపి మహానాడుకు సర్వం సిద్ధమైంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని వేమగిరి ఈ వేడుకలకు వేదికైంది. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల ముగింపు సభనూ ఇక్కడే నిర్వహించనుండడంతో మహానాడుకు ప్రత్యేకత నెలకొంది. సంక్షేమం, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ఆరోగ్య, సంస్థాగత అంశాలపై మహానాడులో చర్చలు జరగనున్నాయి. అనంతరం ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనే శుక్ర, శనివారాల్లో మహానాడు జరగనుంది. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి ముగింపు సభ ఈ వేడుకల్లోనే నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా మహానాడుకు ఏర్పాట్లు చేశారు. గోదావరి జిల్లాలో టిడిపి బలోపేతానికి ఈ మహానాడు దోహదపడుతుందని నాయకులు ఆశిస్తున్నారు. ఎన్నికల సంవత్సరంలో జరిగే దీనిలో టిడిపి మ్యానిఫెస్టోను కూడా ప్రకటించనుంది. 38 ఎకరాల విశాలమైన గ్రౌండ్‌లో ఆదివారం మహానాడు సభ జరగనుంది. ఆ రోజు పది నుంచి 15 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. శనివారం టిడిపి ప్రతినిధుల సభను సుమారు 15 వేల మందితో నిర్వహించనున్నారు. ఇందుకు అనుగుణంగా వేదికను ఏర్పాటు చేశారు. రక్తదానం శిబిరం, ఫొటో ఎగ్జిబిషన్ గ్యాలరీ, భోజన హాళ్లను సుందరంగా తీర్చిదిద్దారు. గోదావరి రుచులతో అతిథ్యాన్ని ఇవ్వనున్నారు. తరలొచ్చే నాయకుల కోసం రాజమహేంద్రవరంతోపాటు పరిసర ప్రాంతాల్లోని హోటళ్లు, కల్యాణ మండపాలు, గెస్ట్ హౌస్‌లను పది రోజులు క్రితమే బుక్ చేశారు. మహానాడు జరిగే ప్రాంతంతోపాటు జాతీయ రహదారి పొడవునా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం నగరమంతా టిడిపి పార్టీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. మహానాడు కార్యక్రమాలు నిర్వహించడానికి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఆయన మూడు రోజులపాటు ఇక్కడే బస చేస్తారు.

మహానాడు వేదికపై చంద్రబాబుతోపాటు పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ ముఖ్యనేతలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ఎంఎల్ఎలు, ఎంపిలు, పార్లమెంటరీ ఇన్‌ఛార్జులు ఆశీనులవుతారు. వేదికపై సుమారు 300 మంది వరకు ఉండే అవకాశం ఉంది. ఒక్కో తీర్మానంపై కనీసం ఇద్దరు చొప్పున సుమారు 50 మంది వరకూ మాట్లాడే అవకాశం ఉంది.

రాజమహేంద్రవరంలో మహానాడు కోసం ముస్తాబైన వేదిక



అర్హులైన యానాదులకు 'జాబ్‌కార్డులు'

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'వృద్ధాలే వారికి ఉపాధి' శీర్షికన 'ప్రజాశక్తి' ప్రధాన సంచికలో ఈ నెల 24న ప్రచురితమైన కథనానికి స్పందన వచ్చింది. సంబంధిత అధికారులకు తిరుపతి జిల్లా డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ ఫోన్ చేసి వెంటనే ఆ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన వారికి జాబ్‌కార్డులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రామచంద్రాపురం మండల ఎపిఒ హంసవేణి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. రామాపురం డంపింగ్ యార్డు వద్ద నివసిస్తున్న యానాదుల దగ్గర 'జాబ్‌కార్డులు' సేకరిస్తున్నామని, జూన్ 1న వారితో సమావేశం ఏర్పాటు చేసి అర్హులందరికీ జాబ్‌కార్డులు ఇచ్చి ఉపాధి పనులు కల్పిస్తామని చెప్పారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు (నెల్లూరు)

వడదెబ్బకు వృద్ధుడు మృతి చెందిన ఘటన నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని గువ్వాడి గ్రామానికి చెందిన నీసు పెద్ద పుల్లయ్య (61) గత వారంరోజుల నుంచి అధిక ఉష్ణోగ్రతల కారణంతో గురువారం రాత్రి ఒక్కసారిగా కళ్లు తిరిగి కింద పడిపోయారు. కుటుంబ సభ్యులు నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆయనకు భార్య ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

వికలాంగ ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పించాలి

- అబ్దుల్ రజాక్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లోని వికలాంగ ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ది రైట్ ఆఫ్ పర్సన్ డిజబిలిటీ యాక్టు-2016 ప్రకారం వికలాంగ ఉద్యోగులకు బదిలీల్లో జిఓ 05ను సవరించాలని శుక్రవారం డైరెక్టరుకు వినతిపత్రం ఇచ్చామన్నారు.

మత్స్యపాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మత్స్య పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని రాష్ట్ర మత్స్య ఫిషరీష్ యూనివర్సిటీ పేర్కొంది. మత్స్య పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఈ నెల 29 నుంచి చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇతర వివరాలకు www.apfu.ap.gov.in లేదా www.aptonline.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని యూనివర్సిటీ పేర్కొంది.

జనసేన అధికార ప్రతినిధిగా దాసరి కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన అధికార ప్రతినిధిగా విజయవాడకు చెందిన దాసరి కిరణ్‌కుమార్‌ను ఆ పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి హరిప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కిరణ్‌కుమార్ సేవలందిస్తున్నారని, అధికార ప్రతినిధిగా సమర్థవంతంగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎర్ర గంగిరెడ్డికి చుక్కెదురు

- హైకోర్టు ఆదేశాలపై 'సుప్రీం' స్టే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. జులై 1న ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం ధర్మాసనం స్టే ఇచ్చింది. బెయిల్ మంజూరు చేయడంతోపాటు కస్టడీ తరువాత విడుదల తేదీని ఖరారు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీత సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ పంకజ్ మిత్తల్లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.

దళితులకు 'ఉపాధి' పనులే ఆసరా!

- సమగ్రంగా అమలు కాని చట్టం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

వామపక్షాల కృషి, పోరాటం ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై తిరుపతి జిల్లాలో దళితులు అధికంగా ఆధారపడుతున్నారు. ఆ తర్వాత స్థానంలో గిరిజనులు ఉన్నారు. ఉపాధి పనులకు వెళ్తున్న వారిలో మహిళలే అధికం. ఇతర పనులు దొరక్కపోవడంతో వీరందరికీ ఉపాధి పనులే దిక్కవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి మరింత మందికి పనులు కల్పించాల్సి ఉంది. దీనికి భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తూ ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. జాబ్ కార్డుదారులకు ముఖ్యంగా దళితుల, మహిళల పొట్టగొట్టాలని చూస్తున్నాయి. వేతనం గిట్టుబాటు కావడం లేదు. పని ప్రదేశంలో చట్టం ప్రకారం కల్పించాల్సిన ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం లేదు. రైతుల పొలాల్లోకి పనికి వెళ్తే ఉదయం సద్దెన్నం, మధ్యాహ్నం భోజనం పెట్టి రూ.500 ఇస్తున్నారని, ఉపాధి పనులకు వెళితే సొంత పనిముట్లు, ఆటో ఛార్జి, నీళ్ల బాటిల్, మజ్జిగ ప్యాకెట్లు తీసుకుని తామే తీసుకెళ్లాల్సి వస్తోందని, రెండు పూటలా పనిచేసినా ఖర్చులుపోగా రోజుకు రూ.200 కూడా మిగలడం లేదని పలువురు ఉపాధి కార్మికులు 'ప్రజాశక్తి'కి తెలిపారు. రామచంద్రాపురం మండలం రామాపురం పంచాయతీలో 2,100 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న చెరువు, వంక, అడవులకు ట్రెంచింగ్ పనులు 150 మంది చేస్తున్నారు. వారిలో వంద మంది దళితులు ఉన్నారు.

దళితులే ఎక్కువగా పనికొస్తున్నారు

తిరుపతి జిల్లాలో ఉపాధి పనులకు వస్తున్న వారిలో ఎస్‌సిలు, ఎస్‌టిలు 75 నుంచి 80 శాతం మంది ఉన్నారు. వీరిలో మహిళలే ఎక్కువమంది. జిల్లా వ్యాప్తంగా 2.76 లక్షల మంది జాబ్‌కార్డుదారులు ఉన్నారు. వీరిలో ఎస్‌సిలు 1.01 లక్షల మంది, ఎస్‌టిలు 26,600 మంది ఉన్నారు. గతేడాది 1.05 లక్షల మంది జాబ్‌కార్డుదారులు పనులకు వచ్చారు. ఈ ఏడాది 95 వేల మంది మాత్రమే వస్తున్నారు. వారిలో దళిత మహిళలే అధికంగా ఉన్నారు.

- శ్రీనివాసప్రసాద్, జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్

ఆటో ఖర్చులూ మావే

రామచంద్రాపురం మండలంలోని ఎస్‌టి కాలనీ వెనకాల అడవిలో అమృత సరోవరం ఛానల్ పనులు జరుగుతున్నాయి. అక్కడకు వెళ్లాలంటే ఆటో తప్ప మరో మార్గం లేదు. ఆటోకి ఒక్కొక్కరం రూ.40 రానుపోను ఇచ్చి పనులకు వెళ్లి వస్తున్నాం. రోజంతా పనిచేస్తే రూ.250 మించి వేతనం రావడం లేదు. అందులో ఆటో ఛార్జి, నీళ్ల బాటిల్, మజ్జిగ ప్యాకెట్లు ఖర్చుపోగా మిగిలేది 180 రూపాయలే. అదే రైతు పొలాల్లో పనులకు వెళితే మధ్యాహ్నానికి రూ.500 ఇస్తారు.

- సి.చెంగయ్య, రామాపురం

రోజుకు రూ.600 ఇవ్వాలి

మా ఊరు తిరుపతి సమీపంలో ఉండడం వల్ల పొలాలన్నీ ప్లాట్లుగా మారిపోయాయి. పొలం పనులు లేకుండా పోయాయి. ఉపాధి హామీ పనులే మాకు దిక్కవుతున్నాయి. ఇచ్చే కూలి ఏ మాత్రమూ గిట్టుబాటు కావడం లేదు. అన్ని సౌకర్యాలూ కల్పిస్తూ రోజుకు రూ.600 ఇవ్వాలి. 50 మంది పనిచేస్తుంటే అందులో 40 మంది రామాపురం దళితవాడ నుంచే వస్తున్నాం. ఇందులో 30 మంది మహిళలే.

- చెంగమ్మ, రామాపురం

కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాల వల్లే లోటు బడ్జెట్ గ్రాంటు విడుదల

- ఆర్థికశాఖ మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగిస్తున్నందునే 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ లోటు గ్రాంటు (ఆర్‌డిజి) రూ.10,460.87 కోట్లను కేంద్ర ఆర్థికశాఖ రాష్ట్రానికి విడుదల చేసిందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెవెన్యూ గ్రాంటుకు సంబంధించిన ఉత్తర్వుల్లో డెఫిసిట్ గ్రాంటు ఉపయోగించి చేపట్టే ప్రాజెక్టులకు అన్ని చట్టబద్ధమైన అనుమతులు ఉండాలని, ఎప్పటికప్పుడు పనుల పురోగతి, ప్రాజెక్టు పూర్తి కోసం పర్యవేక్షణ ఉండాలని, ఖర్చుల విషయంలో సాధారణ ఆర్థిక విషయాలు-2017 పాటించాలని సూచించినట్లు తెలిపారు. నిధుల వినియోగానికి సంబంధించి ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలోని అన్ని అంశాలతోపాటు 2014-15 ఆర్థిక ఏడాది రెవెన్యూలోటు భర్తీని కూడా సాధించలేకపోయిందని బుగ్గన విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ఆర్‌డిజి విడుదల కోసం కేంద్ర ప్రభుత్వం కోరిన విధంగా సమాచారాన్ని సమర్పించి చట్ట ప్రకారం రావాల్సిన రెవెన్యూలోటును తెస్తున్నట్లు వెల్లడించారు.

ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు

- మాన్యువల్‌గా నిర్వహించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులను ఆన్‌లైన్‌లో కాకుండా మాన్యువల్‌గా చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్‌ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్ ప్రకటించడానికి ముందు విద్యాశాఖ మంత్రి అధికారులతో జరిపిన చర్చల్లో బదిలీలు అనంతరం ఉద్యోగోన్నతులు మాన్యువల్‌గా నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియ దానికి భిన్నంగా ఉండటం సరికాదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖాళీలను చూపకుండా ముందుగానే అన్ విల్లింగ్ తీసుకోవడం, గత ఉద్యోగోన్నతులు ఇచ్చే ప్రక్రియకు భిన్నమైందన్నారు. గతంలో రూ.2,500 అలవెన్స్ ఇచ్చి సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా బోధన చేయించుకున్నారని, వీరందరికీ ఉద్యోగోన్నతులు కల్పిస్తామని చెప్పారని, అయితే ఆయా ఉపాధ్యాయులకు రూ.2,500 ఇవ్వకపోగా, ఇచ్చిన హామీని సైతం నెరవేర్చకుండా అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైనా రూ.2,500 అలవెన్స్‌తో పనిచేసిన ఉపాధ్యాయులందరికీ ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ సైతం నెరవేర్చకుండా అధికారులు ఏవేవో నిబంధనల పేరుతో మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించకుండా చేయడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎంఇఒ-2 ప్రమోషన్ కౌన్సెలింగ్ సైతం షెడ్యూల్ ప్రకటించకుండా తాత్సారం చేస్తున్నారని, ఫలితంగా కౌన్సెలింగ్ ప్రక్రియలో ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. కౌన్సెలింగ్‌లో 70 శాతానికి పైగా ఉపాధ్యాయులు అన్‌విల్లింగ్ ఇస్తున్న విషయాన్ని అధికారులు గమనించి, అన్ని రకాల ఉద్యోగోన్నతులు మాన్యువల్‌గా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే ఇతర ఉపాధ్యాయ సంఘాలతో కలిసి పోరాటానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

రైతాంగ సమస్యల పరిష్కారానికి చొరవ

- ఎంపి కనకమేడలకు రైతు సంఘాల సమన్వయ సమితి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ స్వామినాథన్ సూచించిన సి2 ప్లస్ ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని కోరుతూ రైతాంగం చేస్తున్న ఉద్యమానికి మద్దతివ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో టిడిపి రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడ సూర్యారావుపేటలోని కనకమేడల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా మరో దీర్ఘకాలిక పోరాటానికి సమాయత్తం అవుతుందని, ఈ పోరాటంలో పార్లమెంటు పరిధిలోని ఎంపిలందరూ రైతాంగ ప్రతినిధులుగా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ.. రైతు ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు కృషి చేయాలని, ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని కోరారు. సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. విద్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ఏర్పాటు విరమించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కనకమేడలను కోరారు.

ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య మాట్లాడుతూ.. రైతులు, కౌలు రైతులు ప్రైవేటు అప్పులతో సహా అన్ని పంట రుణాలనూ మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమనం చట్టం తీసుకొచ్చేందుకు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. 60 ఏళ్లు పైబడిన రైతు, కౌలు రైతులకు నెలకు రూ.6 వేల చొప్పున పెన్షన్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు.

చట్టానికి లోబడే హిందూజాకు చెల్లింపులు

- ఇంధనశాఖ కార్యదర్శి కె విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ కొనుగోళ్లలో హిందూజా సంస్థకు చట్టానికి లోబడి, నిబంధనల మేరకే చెల్లింపులు చేసినట్లు రాష్ట్ర ఇంధనశాఖ కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. శుక్రవారం విజయవాడలో విద్యుత్‌సౌధలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో హిందూజా సంస్థ ఎలక్ట్రిసిటీ బోర్డు ఉన్నప్పుడు 1994 నుంచి కార్యకలాపాలు చేస్తోందన్నారు. 2016లో హిందూజా సంస్థ పిపిఎ అగ్రిమెంటు చేసుకుందన్నారు. ఫిక్స్‌డ్ ఛార్జీలు, వేరియబుల్ ఛార్జీలను ఫిక్స్ చేసి అగ్రిమెంట్ వుంటుందన్నారు. అగ్రిమెంట్‌లో భాగంగా విద్యుత్‌ను తీసుకుంటే ఆధారంగా ఫిక్స్‌డ్ లేదా వేరియబుల్ ఛార్జీల ప్రకారం చెల్లింపులు చేయాల్సి వుంటుందని తెలిపారు. విద్యుత్‌ను తీసుకోకపోయినా ఫిక్స్‌డ్ ఛార్జీలు చెల్లించాలని విద్యుదుత్పత్తి సంస్థలకు చట్టం చెబుతోందన్నారు. పిపిఎ అగ్రిమెంటు చేసుకున్నాక రాష్ట్రంలో 2018 నుంచి విద్యుదుత్పత్తి మిగులులోకి రావడంతో విద్యుత్ పంపిణీ సంస్థలు హిందూజా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను తీసుకోలేమని చెప్పామన్నారు. దీంతో హిందూజా సంస్థ కోర్టుకు వెళ్లిందన్నారు. అగ్రిమెంటు ప్రకారం విద్యుత్‌ను తీసుకోని కాలంకు ఫిక్స్‌డ్ రేట్ చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. ఈ అంశంలో విద్యుత్ పంపిణీ సంస్థలు కోర్టు ధిక్కారణ కేసులను కూడా ఎదుర్కొన్నాయని తెలిపారు. అంతా చట్టానికి లోబడి ఆర్థికశాఖ అనుమతుల మేరకే చెల్లింపులు చేశామన్నారు. ఈ సమావేశంలో ఇంధన జాయింట్ సెక్రటరీ కుమార్‌రెడ్డి, ఎపిసిపిడిసిఎల్ ఎమ్‌డి పద్మ జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

ప్రముఖ దర్శకుడు కె వాసు కన్నుమూత

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

సినీ పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటుడు శరత్‌బాబు మరణవార్తను మరవక ముందే ప్రముఖ దర్శకుడు కె.వాసు కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. సీనియర్ దర్శకుడు కె.ప్రత్యగాత్మ కుమారుడే కె.వాసు. ఆయన బాబాయి హేమాంబరధరరావు దర్శకులే. కృష్ణా జిల్లా ముదునూరుకు చెందిన వాసు తండ్రి బాటలోనే పరిశ్రమలోకి అడుగుపెట్టి పలు చిత్రాలు తెరకెక్కించారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన తొలి చిత్రం 'ఆడపిల్లల తండ్రి'. కృష్ణంరాజు హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. 'ప్రాణం ఖరీదు'తో చిరంజీవిని నటుడిగా పరిచయం చేశారు. 'కోతల రాయుడు', 'సరదా రాముడు', 'పక్కింటి అమ్మాయి', 'కలహాల కాపురం', 'అల్లుళ్ళొస్తున్నారు', 'కొత్త దంపతులు', 'ఆడపిల్ల', 'పుట్టినిల్లా మెట్టినిల్లా' వంటి చిత్రాలు వాసుకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. వాసు దర్శకత్వం వహించిన 'అయ్యప్పస్వామి మహత్యం', 'శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం' సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్‌హిట్స్ అందుకున్నాయి. 'శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం' పాటలు అప్పటికి, ఇప్పటికీ అజరామరం. 2008లో విడుదలైన 'గజిబిజి' సినిమా తర్వాత వాసు దర్శకత్వానికి దూరమయ్యారు. కె.వాసు మృతి పట్ల జనసేన అధినేత, సినీ నటులు పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వాసు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానంటూ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

14 సంక్షేమ తీర్మానాలపై చర్చ

- దసరా నాటికి ఎన్నికల మ్యానిఫెస్టో
- టిడిపి పొలిట్ బ్యూరో నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహానాడులో చర్చించాల్సిన 14 తీర్మానాలను టిడిపి పొలిట్ బ్యూరో ఆమోదించింది. రాజమహేంద్రవరంలోని మంజీర హోటల్‌లో శుక్రవారం ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. మహానాడులో ప్రధానంగా ప్రజల సంక్షేమంపైనే ఎక్కువ చర్చిస్తామని ఆ పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు కాల్వ శ్రీనివాసులు, రావుల చంద్రశేఖర్ రెడ్డి సమావేశం అనంతరం మీడియాకు తెలిపారు. మహానాడు, ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు కలిపి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు నిర్వహించబోయే ఆఖరి మహానాడు అని తెలిపారు. దసరా నాటికి తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందిస్తుందన్నారు. తాము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని వైసిపి విషప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో వైసిపి కార్యకర్తలకు మాత్రమే పథకాలు అందుతున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన అందరికీ ఇప్పుడు అందిస్తున్న వాటికంటే రెట్టింపు సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ అంశాలపై చర్చిస్తామన్నారు. తమ ప్రభుత్వంలో అమలు చేసిన కొన్ని పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, వాటిని తిరిగి ప్రారంభిస్తామన్నారు.

నాలుగేళ్ల జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు, యువత, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. వీరి సమస్యలపై ప్రధానంగా చర్చ ఉంటుందన్నారు. దళితులు, బిసిలపై జరుగుతున్న దాడులపై కూడా చర్చ నిర్వహిస్తామని చెప్పారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు తాము వ్యతిరేకం కాదన్నారు. ఆర్3 జోన్‌లో పేదలకు 5శాతం భూమిని కేటాయించామని, అందులో కాకుండా ఆర్5 జోన్‌లో ఇవ్వడానికే తాము వ్యతిరేకమన్నారు. అమరావతిని నాశనం చేయాలనే కుట్రతో ఆర్5 జోన్‌లో ఇళ్లు కేటాయించారని తెలిపారు. ఈ నెల 28న నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవానికి తమ పార్టీ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు తమ పార్టీ రాజకీయ విధానాన్ని చంద్రబాబు ప్రకటిస్తారని తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా జరిగాయని తెలిపారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేయడంతో పాటు కేంద్రంపై ఒత్తిడి తేస్తామన్నారు.

నేడే అధ్యక్షుడి ఎన్నిక

ఈ మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఆ పార్టీ నేత అశోక గజపతిరాజు ఆధ్వర్యంలో ఎన్నికల కమిటీకి పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. ఈ కమిటీలో కాల్వ శ్రీనివాసులు,నక్కా ఆనంద్‌బాబు, గుమ్మడి సంధ్యారాణి, ఎన్‌ఎండి ఫరూక్ సభ్యులుగా ఉంటారు. శనివారం ఉదయం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. సాయంత్రం నాటికి అధ్యక్షుని ఎన్నిక పూర్తవుంది.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ ఎల్‌ఎంఎం విభాగం ఉద్యోగులు

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు యువత ముందుకు రావాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలోకి యువత ముందుకు రావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 834వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎల్‌ఎంఎం విభాగం ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు ఎల్‌వి.రమణ, ఎస్.సత్యనారాయణ, సురేష్ మాట్లాడుతూ ఉక్కు ఉద్యోగుల పోరాటానికి యువశక్తి తోడుకావాలన్నారు. రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తే తప్ప, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సాధ్యం కాదన్నారు. ఇప్పటికే రిటైర్‌మెంట్లు పెరిగి శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గుతోందని, ఈ విషయాన్ని గుర్తెరిగి యువత మేలుకోవాల్సి ఉందని తెలిపారు. కేంద్రం ఉత్పత్తిని తగ్గించి స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందన్నారు. ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు ఉక్కు ఉద్యోగులు, ప్రజలు ఐక్యంగా ముందుకెళ్లాలని కోరారు. ఈ పోరాటంలో తప్పక విజయం సాధిస్తామని తెలిపారు. దీక్షల్లో ఉక్కు ఉద్యోగులు సీతారామరాజు, డోకి మురళి, త్రినాథ్, సుబ్బరాజు, సూర్యప్రకాష్, జి.సత్యనారాయణ, బషీర్, డిఎస్‌ఎన్.రావు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ రూల్స్ ప్రకారమే ప్రమోషన్లు

- రైల్వేశాఖ కేసులో హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

నోటిఫికేషన్‌కు విరుద్ధంగా ప్రమోషన్లు చేయడానికి వీల్లేదని, రాత పరీక్ష ప్రతిభ ఆధారంగా అని చెప్పి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. పర్మినెంట్ పే సూపర్‌వైజర్లకు శాఖాపరమైన పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగోన్నతుల కల్పనకు దక్షిణ మధ్య రైల్వే రాత పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారిలో సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ కల్పించడం చెల్లదని కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ గతంలో ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ రైల్వేశాఖ దాఖలు చేసిన అప్పీల్‌ను డిస్మిస్ చేస్తూ న్యాయమూర్తులు జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ వి గోపాలకృష్ణారావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. పర్మినెంటు పే సూపర్‌వైజర్లకు 16 పోస్టుల ఉద్యోగోన్నతికి 2004లో దక్షిణ మధ్య రైల్వే నోటిపికేషన్ ఇచ్చింది. 181 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 176 మంది అర్హత పొందారు. రాత పరీక్షల్లో 59 మంది ఉత్తీర్ణత పొందారు. వీరిలో మెరిట్ ఆధారంగా సీనియార్టీ ప్రకారం ఉద్యోగోన్నతి కల్పించడాన్ని పలువురు అభ్యర్థులు క్యాట్‌లో సవాల్ చేశారు. వారి వాదనను క్యాట్ సమర్థించడాన్ని రైల్వేశాఖ సవాల్ చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది.

ఎపిఎస్‌ఆర్‌టిసి రిటైర్డు ఉద్యోగులకు 'ఆర్థిక' సెటిల్‌మెంట్స్ చేయాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రిటైర్డు ఆర్‌టిసి ఉద్యోగులకు అన్ని రకాల ఆర్థికపరమైన సెటిల్‌మెంట్లు చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎపిఎస్‌ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గద్దె రవీంద్రరావు, కానాల గంగాధరరావుతో కలిసి ట్రెజరీ అథారిటీ డైరెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసిలో 2020 నుంచి ఇప్పటి వరకు రిటైర్డు ఉద్యోగులకు ఎలాంటి ఆర్థికపరమైన సెటిల్‌మెంట్లు చేయలేదన్నారు. గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సెటిల్‌మెంట్ చేయాల్సి వుందన్నారు. రిటైర్డు ఉద్యోగులతోపాటు మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన వారికి, వాలంటీరుగా రిటైర్డు అయినవారికి కూడా సెటిల్‌మెంట్స్ చేయాలని కోరారు. ఆర్థికంగా చితికిపోయిన రిటైర్డు, మెడికల్ అన్‌ఫిట్, వలంటీర్ రిటైర్మెంటు ఉద్యోగులకు ప్రభుత్వం తక్షణమే అన్ని రకాల చెల్లింపులకూ చర్యలు తీసుకోవాలన్నారు.

సంచార దంత వైద్య వాహనాన్ని ప్రారంభించిన మంత్రి విడదల రజని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ ఆరోగ్య మిషన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విజయవాడ ప్రభుత్వ దంత వైద్యకళాశాల ఆసుపత్రికి చెందిన సంచార దంత వైద్యవాహనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ మంగళగిరి ఎపిఐఐసి భవనంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరు జె.నివాస్, స్టేట్ ప్రోగ్రామ్ మేనేజరు డాక్టర్ వెంకట రవికిరణ్, నేషనల్ ఓ రల్ హెల్త్ ప్రోగ్రామ్ స్టేట్ నోడల్ ఆఫీసరు డాక్టర్ ఇ.ప్రశాంత్, స్టేట్ ఓరల్ హెల్త్ కన్సల్‌టెంట్ డాక్టర్ సౌజన్యలక్ష్మి విజయవాడ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవినాష్ బెయిల్‌పై సుదీర్ఘ విచారణ

మొదటి పేజీ తరువాయి

నలుగురు నిందితులను చూశారు కాబట్టి కేసు విచారణకు ఆయన స్టేట్‌మెంట్ కీలకమని న్యాయవాది పేర్కొన్నారు. అప్పటికే కోర్టు సమయం ముగిసింది.

అవినాష్‌రెడ్డి తల్లిని హైదరాబాద్ తరలింపు

అవినాష్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మిని కర్నూలు విశ్వభారతి ఆస్పత్రి నుంచి హైదరాబాద్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ (ఎఐజి)కి శుక్రవారం సాయంత్రం తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అవినాష్‌రెడ్డి కూడా ఆమె వెంటే ఉన్నారు.

భాస్కర్‌రెడ్డికి అస్వస్థత

వివేకా హత్య కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. బిపి పెరగడంతో వెంటనే ఆయనను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం కుదురుపడిన అనంతరం జైలుకు మళ్లీ తీసుకెళ్లారు.

రాష్ట్రపతిని విస్మరించడం రాజ్యాంగ వ్యతిరేకం

మొదటి పేజీ తరువాయి

క్లీన్‌చిట్ తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అదానీ వ్యవహారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ తప్ప మరో మార్గం లేదన్నారు. సెబికి లేని అధికారాలు కూడా జెపిసికి వుంటాయని అన్నారు. క్రోనిక్యాపిటల్‌తో దేశంలో పెద్ద దోపిడీ జరుగుతోందన్నారు.

నిరంకుశత్వం పెరుగుతోంది

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశత్వం ప్రమాదకరంగా పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ, పాండిచ్చేరి వంటి రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల స్థానంలో లెఫ్టినెంట్ గవర్నర్ల ద్వారా పాలించుకోవాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు వ్యతిరేకిస్తూ జడ్జిమెంటు ఇచ్చిందన్నారు. ఆ తీర్పును నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చి మళ్లీ అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్ల చేతికే ఇవ్వడం ప్రమాదకర చర్య అని అన్నారు.

నోట్ల రద్దు తుగ్లక్ చర్య అని నిరూపణైంది

దేశంలో అవినీతిని అరికడతామని, నల్లడబ్బును వెలికి తీస్తామని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన పెద్దనోట్ల రద్దు ప్రక్రియ తుగ్లక్ చర్య అని నిరూపణ అయ్యిందని తెలిపారు. రూ.ఐదు వందలు, రూ.వెయ్యి నోట్లు రద్దుచేసి రూ.రెండువేల నోటును తేవడాన్ని ఆనాడే తీవ్రంగా వ్యతిరేకించామని అన్నారు. నోట్లరద్దు ప్రక్రియతో అవినీతి తగ్గకపోగా మరింత పెరిగిపోయిందని అన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

తుళ్లూరు దీక్షా శిబిరం మీదుగా వాహనాలు వెళుతున్న సమయంలో రైతుల నినాదాలు

మందడం శిబిరంలో ఉరితాడు తో రైతుల నిరసన, తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద వైసిపి నినాదాలు చేసిన వ్యక్తిపై దాడి చేస్తున్న రైతులు

రాజధానిలో 'సెంటు స్థలం' సెగలు

దీక్షా శిబిరాల్లో నల్లబెలూన్లు, నల్లరిబ్బన్లతో రైతుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

అమరావతి రాజధానిలో సెంటు స్థలం సెగలు చల్లారడంలేదు. రాజధానిలోని ఆర్‌5 జోన్‌లో ఇళ్ల స్థలాల పంపిణీని వ్యతిరేకిస్తూ పలు గ్రామాల్లో రైతులు తమ దీక్షా శిబిరాల్లో నల్లబెలూన్లు ఎగురవేసి శుక్రవారం తమ నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసేందుకు వెంకటపాలెం రావడాన్ని పురస్కరించుకొని అమరావతి ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో తుళ్లూరు, మందడం, వెలగపూడిలోని దీక్షా శిబిరాల్లో రైతులు, మహిళలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. రాజధాని గ్రామాల్లో రైతులు తమ ఇళ్లపై నల్ల జెండాలు, బెలున్లు కట్టారు. ఉద్దండరాయునిపాలెం దీక్షా శిబిరం నుంచి రాజధానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ప్రదేశం వరకు రైతులు ప్రదర్శన చేశారు. మోకాళ్లపై నిలబడి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకం వద్ద అసైన్డ్ రైతు పులి చిన్నా, మరికొందరు రైతులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. మందడంలో రైతులు మెడకు ఉరితాళ్లను తగిలించుకొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తుళ్లూరులో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరాహార దీక్ష చేపట్టారు. పెద్ద సంఖ్యలో శిబిరానికి వచ్చిన రైతులు, మహిళలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని 'గో బ్యాక్ సిఎం' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అక్రమ ఆర్ 5 జోన్‌ను రద్దు చేయాలని, సెంటు స్థలం పేరుతో పేదలను మోసం చేయొద్దంటూ సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులను రోడ్డుపైకి రానీయకుండా పోలీసులు తాళ్లను అడ్డుగా పెట్టారు.

వైసిపి కార్యకర్తపై దాడి

వెంకటపాలెంలో సిఎం సభ ముగిశాక బస్సులు, ఇతర వాహనాలు తుళ్లూరు రైతు దీక్షా శిబిరం ముందు నుంచి తిరిగి వెళుతున్న సమయంలో ఉద్రిక్తత నెలకొంది. వాహనాల్లో వెళుతున్న వాళ్లు రైతులను చూసి జై జగన్ అనడం.. రైతులు జై అమరావతి అంటూ సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. ఓ దశలో రైతులు, మహిళలు దీక్షా శిబిరం నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చి బైఠాయించారు. బెలున్లు ఎగురవేశారు. మేడికొండూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త లాం చినరాయప్ప సిఎం సభ నుంచి వస్తూ జై జగన్ అనడంతో రైతులు కోపోద్రిక్తులయ్యారు. ఆయనపై దాడి చేశారు. తాను మద్యం తాగానని, తప్పయ్యిందని చెప్పినా రైతులు శాంతించకపోవడంతో పోలీసులు అతడిని అక్కడ నుంచి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం విడుదల చేశారు.

సిఎం చేసేవన్నీ అబద్ధాలే : ధూళిపాళ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధానిలో పట్టాల పంపిణీలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాటలన్నీ అబద్ధాలని టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. గుంటూరులోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో రాజధానిని నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్ కూడా లెక్కచేయకుండా భూములు పందేరం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు చెందిన భూముల్లో పేదలకు ఇచ్చే ఇళ్ల పట్టాల మీద వారికి ఎలాంటి హక్కులేదన్న సంగతి తెలియదా? అని ప్రశ్నించారు.

కన్న కొడుకునే కడతేర్చిన తండ్రి

ప్రజాశక్తి - నకరికల్లు (పల్నాడు జిల్లా)

మృతుడు కిషోర్ (ఫైల్)

పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుండ్లపల్లిలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది. మద్యానికి డబ్బులు అడుగుతున్నాడనే కోపంతో కన్నకొడుకును తండ్రి అత్యంత దారుణంగా తల నరికి హత్య చేశాడు. అనంతరం తలను ఒక సంచిలో తీసుకెళ్లి పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన బత్తుల వీరయ్య, అలివేలు దంపతులకు కిషోర్ (25) అనే కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. పిల్లలిద్దరికీ మూడేళ్ల కిందటే వివాహాలు అయ్యాయి. వీరంత కూలి పనుల మీదే ఆధారపడి జీవించే కుటుంబం కావడంతో వీరయ్య తన భార్య అలివేలును ఇళ్లల్లో పనుల నిమిత్తం కువైట్‌కు పంపించాడు. అక్కడ పనులు చేస్తున్న అలివేలు ప్రతినెలా కొంత డబ్బును ఇంటికి పంపిస్తున్నారు. ఈ డబ్బుల విషయంలో తండ్రీకొడుకుల మధ్య తరచూ గొడవలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి తాగేందుకు డబ్బులు కావాలని కిషోర్ తండ్రి వీరయ్యను అడిగాడు. వీరయ్య తన వద్ద లేవని చెప్పడంతో కిషోర్ చేయి చేసుకున్నాడు. కొడుకు ప్రవర్తనతో విసుగెత్తి పోయిన వీరయ్య తన కుమారుడిని కత్తితో నరికి చంపాడు. అనంతరం అతని శరీరం నుండి తలను వేరు చేశాడు. దాన్ని సంచిలో వేసుకుని గ్రామంలో సంచరించాడు. అనంతరం పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సత్తెనపల్లి డిఎస్‌పి ఆదినారాయణ, రూరల్ సిఐ కోటేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కెనడాలో పల్నాడు యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)

శ్రీధర్

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలానికి చెందిన యువకుడు కెనడాలో అదృశ్యమయ్యారు. పెదమక్కెన గ్రామానికి చెందిన నిడమనూరి శ్రీధర్ కెనడాలోని మాంట్రియల్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో గత నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. ఏప్రిల్ 21న శ్రీధర్ విధులకు హాజరు కాలేదని కెనడాలోని అతని స్నేహితులకు కంపెనీ నిర్వాహకులు ఫోన్ చేయడంతో అదృశ్యమైన విషయం వెలుగు చూసింది. శ్రీధర్ స్నేహితులు ఇండియాలోని ఆయన తల్లిదండ్రులకు ఏప్రిల్ 25న సమాచారం ఇచ్చారు. యువకుడి కుటుంబ సభ్యులు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటికీ 35 రోజులు గడుస్తున్నా కొడుకు ఆచూకీ తెలియలేదని తల్లిదండ్రులు సీతారామయ్య, వెంకటరమణలు కన్నీరుమున్నీం వుతున్నారు. కెనడాలో ఉన్న శ్రీధర్ 2023 మార్చి 23న ఇండియాకు వచ్చారు. ఏప్రిల్ 6వ తేదీ వరకు సొంత ఊరిలో ఉన్న శ్రీధర్ ఏప్రిల్ 7న కెనడా తిరిగి వెళ్లారు. ఏప్రిల్ 15న తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. ఏప్రిల్ 21 నుండి అదశ్యమయ్యాడు. దీంతో శ్రీధర్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో మంత్రి అంబటి రాంబాబు, ఎంపి శ్రీకష్ణదేవరాయలను కలిసి తమ కొడుకు అదృశ్యమైన విషయాన్ని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని తమ కుమారుడి ఆచూకీ కనుగొనాలని విజ్ఞప్తి చేశారు.

పెళ్లికి వచ్చి చెరువులో పడి ముగ్గురు మృతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

పెళ్లి కోసం వచ్చి ప్రమాదవశాత్తు చెరువులో పడి ముగ్గురు మృతి చెందిన సంఘటన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల సిరాలదొడ్డి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఎమ్మిగనూరు మండలం సిరాలదొడ్డి గ్రామానికి పెళ్లి నిమిత్తం బంధువులు వచ్చారు. బట్టలు ఉతకడానికి గ్రామ సమీపంలో ఉన్న చెరువు దగ్గరకు దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామానికి చెందిన సరోజమ్మ, వరిముక్కల గ్రామానికి చెందిన మరియమ్మ (28), గోనెగండ మండలం చిన్ననేలటూరు గ్రామానికి చెందిన సలోమని (26), హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు ఎస్ నాగరాజు (4) వెళ్లారు. నాగరాజు ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయాడు. కాపాడేందుకు వీరు చెరువులోకి దిగారు. ఈత రాకపోడంతో నాగరాజుతో పాటు సలోమని, మరియమ్మ నీటిలో మునిగి మృతి చెందారు. సరోజమ్మను స్థానికంగా ఉంటున్న శ్రీదేవి అనే బాలిక చీర వేసి లాగి ప్రాణాలను కాపాడింది.

9 మంది తమిళ కూలీలు అరెస్ట్

ప్రజాశక్తి - రుద్రవరం (నంద్యాల)

నంద్యాల-కడప జిల్లాల నల్లమల అటవీ సరిహద్దులో తొమ్మిది మంది తమిళ కూలీలను అదుపులోకి తీసుకున్నామని, రెండు ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. రుద్రవరం రేంజ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తొమ్మిది మంది కూలీలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రెండు ఎర్రచందనం దుంగలు స్వాధీనం పరచుకున్నట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రోక్యూర్మెంట్ టెండరు నోటీసు

నెం.02/2023-24 మరియు 03/2023-24, తేది: 25.05.2023

ప్రత్యేక డివిజన్, విజయవాడ పరిధిలో కార్యాచరణ మరియు నిర్వహణ క్రింద 2 పనులకు ఆన్‌లైన్ టెండర్లు పిలువడమైనది. టెండర్ డాక్యుమెంట్స్ లభ్యమగు తేది: 29.05.2023, ఉ.11గం. నుండి 12.06.2023 సా.4గం. వరకు. వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు.

ఫోన్. 9949066255

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, ప్రత్యేక విభాగము, విజయవాడ

DIPRNo:9621/CL/ADVT/1/1/2021-22

పిటి.దీన్‌దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిసాబిలిటీస్ (దివ్యాంగ్‌జన్)
పిడబ్ల్యూ డిఎస్ (దివ్యాంగ్‌జన్) సాధికారత యొక్క శాఖ క్రింద
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
4, విష్ణు దిగంబర్ మార్గ్, న్యూఢిల్లీ-110002

ఖాళీ నోటీసు (ఎడివిటి నెం. 2/2023)

డెప్యుటేషన్/ఒప్పందం ప్రాతిపదికన శ్రీనగర్ (జె అండ్ కె యొక్క యుటి) మరియు లక్నో (ఉత్తర్ ప్రదేశ్) వద్ద దివ్యాంగులు (దివ్యాంగ్‌జన్) స్కిల్ డెవలప్‌మెంట్, పునరావాసం మరియు సాధికారత కొరకు స్థాపించబడిన రీజినల్ సెంటర్ కొరకు డైరెక్టర్ పోస్టు కొరకు అప్లికేషన్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	నియామకం విధానం	పే మాట్రిక్స్ లెవెల్
1.	డైరెక్టర్	రెండు (2)	డెప్యూటేషన్/కాంట్రాక్ట్	డెప్యుటేషన్ : పి.ఎమ్.ఎల్.-12 ఒప్పందం : సంవత్సరానికి 3 శాతం ఇంక్రిమెంట్ కేటాయింపుతో నెలకు రూ.90,000/- ఏకీకృత వేతనం

ఎంప్లాయిమెంట్ న్యూస్ పేపర్‌లో ఈ ప్రకటన యొక్క ప్రచురణ 45 రోజులలోపు అప్లికేషన్ల రిసిప్ట్ కొరకు చివరి తేది. చివరి తేది తర్వాత లభించిన లేదా అసంపూర్తి అప్లికేషన్లు పరిగణించబడవు. మరిన్ని వివరాల కొరకు మా వెబ్ సైట్ : www.pdunippd.in మరియు www.iphnewdeldhi.in ఏదైనా సవరణ వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడుతుందని గమనించండి.

డైరెక్టర్
(పిడియుఎన్ఐపిపిడి)

cbc 38103/12/0005/2324

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచ్ చిరునామా : డి.నెం. 40-5-9/17, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010,
ఫోన్. 08662474781, 2481731, మొబైల్ నెం.7625079119,
E-mail : vijaywada@canfinhomes.com. CIN No. : L85110KA1987PLC008699

అనుబంధం -IV-A [రూల్ 9(1) కి సంబంధించిన నిబంధనలను చూడండి]

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)" మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తనఖా / కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ** బ్రాంచి యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనం** చేసుకొని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు చెందిన బకాయి మొత్తమును **ఋణగ్రహీత : 1) శ్రీమతి అనురాధ బేవర**, డి.నెం.14-45-1, మెయిన్ రోడ్, తులసీ నగర్, కానూరు, విజయవాడ-521137. **2) శ్రీ మణికుమార్ తిరుమని,** డి.నెం.14-45-1, మెయిన్ రోడ్, తులసీ నగర్, కానూరు, విజయవాడ-521137. **3) శ్రీ కుంకులగుంట మహేష్,** డి.నెం.42-46-12, లూనా సెంటర్, సింగ్ నగర్, విజయవాడ. నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని **రూ.30,02,091/- (అక్షరాల ముప్పై లక్షల నలభై రెండు వేల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన **తేది.15.06.2023** న అమ్మటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క **రిజర్వు ధర రూ.21,70,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ.2,17,000/- (అక్షరాల రెండు లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట ఎస్ఆర్ఓ పరిధిలో గల, కానూరు గ్రామం వద్ద సర్వే నెం.3/6 లో మొత్తము 321.2 చ॥గ॥లలో 30 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా గల స్థలము అందుగల "సరస్వతి ఎన్‌క్లేవ్" నందలి మొదటి అంతస్తులో గల నివాస ఫ్లాట్ ఎఫ్ఎఫ్2, 750 చ॥అ॥ల బిల్ట్ అప్ ఏరియా, బాల్కని మరియు ఉమ్మడి ఏరియాలతో కలిపి, 140 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు : ఉత్తరం** : బోయిన వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం** : 16.6 అ॥ల వెడల్పు దారి, **తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్, **పడమర** : మల్లిపెద్ది జనలయయ్య గారి ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఫ్లాట్ నెం.1 ఉమ్మడి గోడ, **తూర్పు** : ఉమ్మడి వరండా, **పడమర** : ఓపెన్ టు స్కై

ఋణభారములు : ఉచితం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ www.canfinhomes.com వద్ద లభించును. క్రింద తెలిపిన లింకు అనగా ఇందుమూలముగా తెలియజేయడమేమనగా https://canfinhomes.com /SearchAuction.aspx ను రిఫర్ చేయండి.

తేది : 26.05.2023
ప్రదేశం : విజయవాడ

సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఇఎస్ఐని బలోపేతం చేయండి

- వైద్యుల భర్తీలు, కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి
- రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల వద్ద ఆందోళనలు

అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇఎస్ఐ ఆస్పత్రులను బలోపేతం చేయాలని, వైద్యుల ఖాళీలను భర్తీ చేయాలని, కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇఎస్ఐ ఆస్పత్రుల వద్ద శుక్రవారం ఆందోళనలు నిర్వహించారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఇఎస్ఐని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని పలువురు నాయకులు విమర్శించారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో డిస్పెన్సరీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ గుణదల ఇఎస్ఐ హాస్పటల్ వద్ద ధర్నా నిర్వహించారు. విజయవాడలో సూపర్ స్పెషాలటీ ఆస్పత్రిని నిర్మించాలని, హాస్పటల్, డిస్పెన్సరీల్లో డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని, మందులు అందుబాటులో ఉంచాలని నినాదాలు చేశారు. అనంతరం ఇఎస్ఐ కార్పొరేషన్ రీజనల్ డైరెక్టర్ ఎ.వేణుగోపాల్, జాయింట్ డైరెక్టర్ గాంధీ, ఇఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ జ్యోతికి వినతిపత్రం అందచేశారు. అనంతపురంలో ఆర్‌టిసి బస్టాండ్ నుంచి శ్రీకంఠం సర్కిల్ మీదుగా ఇఎస్ఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ..ఇఎస్ఐను బలోపేతం చేసి, కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో హిందూపురంలోని ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద నిరసన చేపట్టి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. విశాఖ జిల్లా మల్కాపురంలోని ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. మూసివేసిన ఎచ్చెర్ల, శ్రీకాకుళం ఇఎస్ఐ డిస్పెన్సరీలను వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఇఎస్ఐ రిఫరల్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీకాకుళంలోని ఇఎస్ఐ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా, రేపల్లెలో ఇఎస్ఐ డిస్పెన్సరీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి, ఏలూరు, విజయనగరం, ఒంగోలు, తిరుపతి, వైఎస్ఆర్ అన్నమయ్య జిల్లాలో డిస్పెన్సరీల వద్ద ఆందోళనలు చేపట్టారు.

రాజ్యాధికారం కోసం ఉద్యమం

- బహుజనుల విద్యావంతుల వేదిక

ప్రజాశక్తి - కడప అర్బన్

రాజ్యాధికారం కోసం బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని బహుజనుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జె.వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల సమావేశాన్ని శుక్రవారం కడప జిల్లాలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక గౌరవం, ఆర్థిక న్యాయం, ప్రజాస్వామ్యానికి పునాదులని పేర్కొన్నారు. పుట్టుకతో సామాజిక వెనుకబాటుతనాన్ని అంటకడుతున్నారని, దీని కారణంగానే మనం అణచివేతకు, అగౌరవానికి గురవుతున్నామని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు ఆధిపత్యం నిలుపుకోవడం కోసమే మనతో చేతులు కలుపుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాధి కట్ల వేణుగోపాలకృష్ణ, ప్రొఫెసర్ తోట కోటేశ్వరరావు, హేతువాద సంఘం నాయకులు అశోక్ కుమార్, ప్రసాదరావు, ముస్లిం మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి, సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు రామమోహన్, వెంకటశివ, సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగినా దిక్కులేదు

- ఉపాధి కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి-యంత్రాంగం

ఏలూరు జిల్లా పెదవేగిలో కార్మికులతో మాట్లాడుతున్న ఎ రవి

గ్రామాల్లో చెరువులు వద్ద ముళ్లపొదల్లో పనిచేస్తున్న సందర్భంలో పాములు, తేళ్లు కరిచి ప్రమాదాల భారినపడుతున్నామని ఉపాధి కార్మికులు వాపోయారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, పనిముట్లు, ప్లే స్లిప్పులు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండల్లో పని చేస్తున్నా కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వడంలేదని తెలిపారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం పర్యటించారు. ఉపాధి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం రామసింగవరం, కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాలను వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ ఉపాధి కార్మికులతో మాట్లాడారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురవుతున్నామని, మెడికల్ కిట్లు అందుబాటులో లేవని, తాగేందుకు మంచినీళ్లు కూడా ఇవ్వడంలేదని నేతల ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పని ప్రదేశంలో గాయపడిన ఉపాధి కార్మికులకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలంలోని పెర్కిపాలెం, తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట, గొల్లగూడెం, పోడూరు మండలం జగన్నాథపురంలో పని ప్రదేశాలను నేతలు పరిశీలించారు. రెండు పూటలా పని విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం జెవి.పాలెంలో, కృష్ణా జిల్లా ఉంగుటూరు, గన్నవరం, ఘంటసాల, మోపిదేవి, మచిలీపట్నం రూరల్, గుడివాడ, కంకిపాడు మండలాల్లో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు పర్యటించారు.

ఉపాధి హామీ పథకంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన శుక్రవారం డ్వామా పిడి ఎ.రాముకు వినతిపత్రం అందజేశారు. ఏలూరు జిల్లా పెదవేగి, దెందులూరు, లింగపాలెం, చింతలపూడి, టి.నర్సాపురం మండలాల్లో అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కనుసన్నల్లోనే కార్మికుల నుండి డబ్బు వసూళ్ల దందా సాగుతోందన్నారు. అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసినవారు సెక్యురిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటి ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN: L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యురిటిస్ ఇంటెరెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం. **HLAPGUN00241761**లో తేది **17.02.2023** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **3,15,21,187.26/-** (మూడు కోట్ల పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల నూట ఎనభై ఏడు రూపాయలు మరియు ఇరవై ఆరు పైసలు మాత్రమే) అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **శ్రీ బాలాజీ టెక్స్‌టైల్స్ (దాని భాగస్వామి ద్వారా) మురలీమోహన్ రావు గుంటువల్లి అలియాస్ గుంటువల్లి మురలీమోహన్ రావు అలియాస్ జి మురలీమోహన్ రావు, యజమాని సాయి బాలాజీ సిండికేట్ మరియు గుంటువల్లి ఝాన్సీ లక్ష్మి అలియాస్ జి ఝాన్సీ లక్ష్మి** లను కోరుతూ తేది **21.02.2023** నాడు డిమాండ్ నోటీసు జారీచేయడం జరిగింది.

ఋణం తీసుకున్నవారు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13 (4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేది **24.05.2023** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసినవారు దిగువ **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానికానికి ఈ అస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేది **17.02.2023** నాటికి ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. **3,15,21,187.26/-** (మూడు కోట్ల పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల నూట ఎనభై ఏడు రూపాయలు మరియు ఇరవై ఆరు పైసలు మాత్రమే) మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

నల్లపాడు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ హద్దుల లోపు నల్లపాడులోని డోర్ నం. 46, పట్టాభిపురం, గుంటూరు, పాత ఎసెస్‌మెంట్ నం. 2512, కొత్త ఎసెస్‌మెంట్ నం. 13284, ఎలక్ట్రికల్ ఎస్.సి. నం. 24026, 36175లో ఉన్న డోర్ నం. 3-1-93లో గ్రౌండ్, మొదటి అంతస్తు ఇంటితో పాటు 326 చదరపు గజాలు లేదా (272.56 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల ప్రావర్టీ మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:

తూర్పు : దండమూడి హైమావతికి చెందిన ప్రావర్టీ- 99'-0''
దక్షిణం : రింగు రోడ్డు మార్జిన్- 38'-0''
పశ్చిమం : అనంతసీతారావమ్మకు చెందిన ప్రావర్టీ- 79'-0''
ఉత్తరం : నంబూరు సత్యవతి, తుర్లపాటి స్వరాజ్య లక్ష్మి అన్నపూర్ణ దేవికి చెందిన ప్రావర్టీ- 33'-10''

తేది: 24.05.2023
స్థలం: గుంటూరు

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి-400 018
రీజనల్ ఆఫీస్ : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008

భౌతిక స్వాధీనతా ప్రకటన
(స్థిర అస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి-400018, మహారాష్ట్ర - ఇండియా వద్ద తమ రిజిష్టర్డు కార్యాలయం మరియు బ్రాంచి కార్యాలయం డోర్ నెం. 133-171, 1వ అంతస్తు, మెడ్‌ప్లస్ పైన, 3వ లైను, సాయినాథ్ కాలనీ, ఎంజీ ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు - 522034 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్సు-2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు / సహ-రుణ గ్రహీతలు / హామీదారులు అయిన (రుణగ్రహీత) **నాంచారమ్మ కేశని,** (సహ-రుణ గ్రహీత) **తిరుపతమ్మ కేశని, శివనాగేశ్వరరావు కేశని,** (హామీదారు)లను నోటీసులో తెలిపిన **రూ.5,15,571.00 (ఐదు లక్షల పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **01 జులై 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం. **XSEMGUN00629485.**

పైన తెలిపిన రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 13వ విభాగం (4)వ ఉపవిభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **24 మే, 2023**న స్వాధీన పరచుకొనినారు.

ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు **రూ.5,15,571.00 (ఐదు లక్షల పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ

గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, పొన్నూరు సబ్-డివిజన్‌లోని, ములుకుదురు గ్రామ పంచాయతి ఏరియా, ములుకుదురు గ్రామం నందలి డి.నెం. 144/3బి రు విస్తీర్ణం ఎ.0.29 సెంట్లు, డి.నెం. 144/1 రు విస్తీర్ణం ఎ.1.50 సెంట్లు, డి.నెం. 144/2 రు తదుపరి సబ్-డివిజన్ కాబడి డి.నెం. 144/2ఎ రులో విస్తీర్ణం ఎ.1.30 సెంట్లు మొత్తము 3 డి. నెంబర్లు ఖాళీ స్థలం సింగిల్ ప్లాట్. విక్రయదారు కొనుగోలుదారుకు విక్రయించిన ఖాళీ భూమికి సరిహద్దులు : **ఉత్తరం:** బుక్కరాజు వెంకట రామరాజు స్థలం : 52.5 L, **దక్షిణం:** పంచాయతి బజార్ : 53 L, **తూర్పు :** తాడికొండ శ్రీనివాసరావు స్థలం : 39.5 L, **పడమర:** బుక్కరాజు వెంకట రామరాజు స్థలం : 40L. ఈ నాలుగు సరిహద్దుల మధ్య నున్న విక్రయదారు కొనుగోలుదారుకు విక్రయించిన ఆస్తి Sq.Li :2096 లేదా చ.గజములు: 101 లేదా చ.మీటర్లు: 84.443 అందు ఎలాంటి నిర్మాణములు లేకుండా ఖాళీ స్థలం అందలి ప్రస్తుత ఆర్‌సిసి బిల్డింగ్ నిర్మాణం ఇంటి నెం.3-34

ప్రదేశం: విజయవాడ
తేది: 24-05-2023

అధీకృత అధికారి
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम భారత ప్రభుత్వ రంగ సంస్థ
आन्ध्रा ఆంధ్రా कॉर्पोरेशन కార్పొరేషన్

ఎడ్లపాడు బ్రాంచి
చిరునామా: డి.నెం.6-74/1, మెయిన్‌రోడ్, ఎడ్లపాడు, గుంటూరు జిల్లా-522233. ఫోన్: 08647-276108

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులుకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులు** నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా **పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు రావలసిన దిగువ పేర్కొనబడిన మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన **ది.14-06-2023 తేదీన** విక్రయించబడును. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు బయానాలను దిగువ పేర్కొనబడిన ఆస్తుల దగ్గర పేర్కొనబడినవి.

1) **ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): 1) మెస్సర్స్ గాయత్రి కాటన్ ట్రేడర్స్, యజమాని: శ్రీ కల్లూరి పవన్‌కుమార్,** చిరునామా: 6-40-2, పెద్దబజారు, ఎడ్లపాడు, గుంటూరు-522233. **2) శ్రీమతి కల్లూరి నాగరాణి, భర్త: కల్లూరి పవన్‌కుమార్,** చిరునామా: 6-40-2, పెద్దబజారు, ఎడ్లపాడు, గుంటూరు-522233. **బకాయిసొమ్ము: ది.06-04-2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.77,41,879.41 (అక్షరాల డెబ్బై ఏడు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మరియు నలభై ఒకటి పైసలు) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.**

స్థిరాస్తి యొక్క వివరములు

1) గుంటూరు, యన్ఆర్ఐ ఉమెన్ కాలేజీ, జియస్ఆర్ టవర్స్ ఎదురు, విజయపురి కాలనీ, 7వ లైను, జెకెసి కాలేజీ రోడ్డు, కొరిటెపాడు, డి.నెం.68/1 నందు సన్నిధి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులో **శ్రీ కల్లూరి నాగరాణి పేరునగల** రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.503 మరియు స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** కె.సుబ్బారావు మరియు ఇతరులు 70.1/2 అ॥; **దక్షిణం:** బజారు 70.1/2 అ॥; **తూర్పు:** ఓ.బాపిరెడ్డి మరియు ఇతరులు 115 అ॥; **పడమర:** కె.సుబ్బారావు ఆస్తి ఉమ్మడి 15 అ॥ వెడల్పుగల రోడ్డు 113.1/2 అ॥.

రిజర్వుధర: రూ.39,70,000/- బయానా: రూ.3,97,000/- బిడ్ పెంపుదల: రూ.39,700/-

2) గుంటూరు-522233, ఎడ్లపాడు, యన్‌టిఆర్ స్టాట్యూ సెంటర్ దగ్గర, డి.నెం.362/ఎ, డి.నెం. 6-40/2 నందు స్థలము మరియు రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** కొరిటాల బజారు 24.8; **దక్షిణం:** ఎలిశెట్టి అంజమ్మ 24.10; **పడమర:** మారెల్ల ఆదిలక్ష్మి 24.10; **ఉత్తరం:** గల్లీ బజారు 25.6.

రిజర్వుధర: రూ.16,15,000/- బయానా: రూ.1,61,500/- బిడ్ పెంపుదల: రూ.16,150/-

2) **ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): 1) మెస్సర్స్ విజయసాయి కాటన్ ట్రేడర్స్, యజమాని: శ్రీ రావూరి మాధవి, భర్త: రావూరి నాగేశ్వరరావు,** చిరునామా: లింగారావుపాలెం గ్రామము, ఎడ్లపాడు మండలం-522233. **2) శ్రీ రావూరి నాగేశ్వరరావు (సహ-పూచీదారు), తండ్రి: కోటయ్య,** చిరునామా: లింగారావుపాలెం గ్రామము, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233. **3) శ్రీ అత్తోట రామారావు (సహ-పూచీదారు), తండ్రి: సుబ్బారావు,** చిరునామా: దింతెనపాడు గ్రామము, ఎడ్లపాడు మండలం. **బకాయిసొమ్ము: ది.30-11-2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.1,61,64,000/- (అక్షరాల ఒక కోటి అరవై ఒక్క లక్షల అరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.**

స్థిరాస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా, పిన్‌కోడ్-522233, ఎడ్లపాడు మండలం, మద్రిపాలెం గ్రామము, ఉన్నవ పంచాయతీ, మద్రిపాలెం గ్రామము నందు **శ్రీ నాగేశ్వరరావు పేరునగల** య॥ 1.22 సెం॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందలి భవనము- డోర్ నెం.51-1బి & 51-2బి గల రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** రావూరి కోటయ్యకు చెందిన ఆస్తి; **దక్షిణం:** బొడ్డు సుబ్బారెడ్డికి చెందిన ఆస్తి; **తూర్పు:** అబూరి వెంకటరావు స్టోన్ క్రషర్; **పడమర:** రావూరి కోటయ్యకు చెందిన ఆస్తి మరియు నేషనల్ హైవే రోడ్డు. **ఇదే ఆస్తిని మెస్సర్స్ విజయ దుర్గా స్టోన్ క్రషర్, యజమాని శ్రీ రావూరి నాగేశ్వరరావుకి కూడా విస్తరించబడినది.**

రిజర్వుధర: రూ.1,22,00,000/- బయానా: రూ.12,20,000/- బిడ్ పెంపుదల: రూ.1,22,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 14-06-2023, మ॥ 3-00 గం॥ల నుండి సా॥ 5-00 గం॥ల వరకు
(10 నిమిషాల అపరిమిత స్వీయ పొడిగింపులతో) ఇ వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా www.unionbankofindia.co.in నందు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

తేది : 24-05-2023
ప్రదేశం : ఎడ్లపాడు

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

పెరుగుతున్న ప్రతిఘటన

వివిధ రాష్ట్రాల్లోని సహకార పాల డెయిరీలను మింగేయాలని అమూల్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రతిఘటన పెరగడం హర్షణీయం. తమ రాష్ట్రంలో పాల సేకరణను నిలిపివేయాల్సిందిగా అమూల్‌ను ఆదేశించాలని కోరుతూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాయడం స్వాగతించదగినది. తమిళనాడులో అమూల్ పాలసేకరణ కార్యకలాపాలవల్ల తమిళనాడు సహకార డెయిరీ అవిన్‌పై తీవ్ర ప్రభావం పడుతుందన్నది ముమ్మాటికీ నిజం. అమూల్ పాల సేకరణ శ్వేత విప్లవ స్ఫూర్తికి విరుద్ధమని.. దేశంలో ప్రస్తుత పాల కొరతను మరింత తీవ్రతరం చేస్తుందని, వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న స్టాలిన్ ఆక్షేపణ కాదనలేనిది. అవిన్ గ్రామీణ ప్రాంతాల్లోని సుమారు నాలుగు లక్షల మందికి పైగా సభ్యుల నుండి రోజుకు 35 లక్షల లీటర్ల పాలను సేకరిస్తోంది. పాల ఉత్పత్తిదారులకు లాభదాయకమైన ధరలు చెల్లిస్తోంది. అమూల్ చర్య దశాబ్దాలుగా నిజమైన సహకార స్ఫూర్తితో నడుస్తున్న అవిన్ మిల్క్‌షెడ్ ఒప్పందాన్ని ఉల్లంఘించడమే.

కొత్తగా కేంద్రంలో సృష్టించిన సహకార మంత్రిత్వశాఖకు ఇన్‌ఛార్జిగా ఉన్న హోం మంత్రి అమిత్‌షా కర్ణాటకలోని మాండ్యాలో పర్యటిస్తూ గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ డెయిరీ అమూల్‌లో కర్ణాటక రాష్ట్ర సహకార డెయిరీ నందినిని విలీనం చేయాలని అన్నారు. ఈ ప్రకటనపై కర్ణాటకలో రైతులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నుంచీ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అమూల్‌లో నందినిని విలీనం చేయడం, లేదంటే కర్ణాటకలో నందినికి సమాంతరంగా అమూల్ నెట్‌వర్క్‌ను చొప్పించడం ద్వారా స్థానికంగా నందినిని ధ్వంసం చేయాలని కేంద్రం నిశ్చయించుకుందని కర్ణాటక ప్రజలు గట్టిగా నమ్మారు. ఇటీవలి ఎన్నికల్లో బిజెపి ఘోర పరాజయానికి ఇది కూడా ఓ ప్రధాన కారణం. ఒక సహకార సంస్థను మరొక సహకార సంస్థ కబళించడం సహకార స్ఫూర్తికి విరుద్ధం.

భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం సహకార సంస్థలు రాష్ట్రాల జాబితాలోవి. 2021 వరకు సహకార విభాగం వ్యవసాయ మంత్రిత్వశాఖలో ఒక చిన్న విభాగం. అకస్మాత్తుగా సహకార విభాగాన్ని స్వతంత్ర మంత్రిత్వశాఖ స్థాయికి పెంచి అమిత్‌షాకు ఆ బాధ్యతనిచ్చింది. కేంద్రం నియంత్రణ కిందికి సహకార వ్యవస్థను తీసుకొచ్చే ప్రక్రియ మొదలు పెట్టింది. బహుళ రాష్ట్ర సహకార సంఘాల (ఎంఎస్‌సిఎస్) బిల్లు తెచ్చింది. ఎంఎస్‌సిఎస్ రాష్ట్రాల హక్కులను కాలరాస్తుంది. పాల సహకార రంగాన్ని కార్పొరేటీకరించడం ద్వారా ప్రపంచ పాల మార్కెట్‌లో చేరేందుకు మూడు ఎగుమతి ఆధారిత మల్టీ స్టేట్ మిల్క్ సొసైటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఎగుమతులను ప్రోత్సహించేందుకు పని చేస్తాయని ఈ ఏడాది జనవరి 11న ప్రధాని ప్రకటించారు. మార్చి 10న ఇండియన్ డెయిరీ అసోసియేషన్ వార్షిక సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రెండు లక్షల పంచాయతీలలో స్వతంత్ర పాల సొసైటీలను ఏర్పాటు చేస్తామని, ఇవి అమూల్ నేతత్వంలోని ఎగుమతి ఆధారిత సొసైటీతో ముడిపడి ఉంటాయన్నారు. ఇది కేవలం అమూల్–నందినికే పరిమితం కాదు. పాల సహకార సంస్థలను కార్పొరేట్లు స్వాధీనం చేసుకునే కేంద్రీకరణ. భవిష్యత్తులో మొత్తం పాల ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ రక్షణ ఉండదు. ఇప్పటికే వ్యవసాయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న గ్రామీణ భారతాన్ని మరింత అతలాకుతలం చేస్తుంది. పాల రంగం పల్లె కుటుంబాలను కొంత వరకు నిలబెట్టగా కార్పొరేటీకరణ ఆ ఆసరానూ తొలగిస్తుంది. ఇది దేశంలో గల పది కోట్ల మంది రైతులను దెబ్బతీస్తుంది. కాబట్టే తమిళనాడు సిఎం వ్యతిరేకిస్తున్నారు. కాని, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే బాగా నడుస్తున్న సహకార డెయిరీలను దెబ్బ తీసేలా రాష్ట్ర ప్రభుత్వమే అమూల్ ను ముందుకు తీసుకురావడం తగదు. పాల రైతుల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం ప్రభుత్వ బాధ్యత. కేరళ రాష్ట్ర సహకార డెయిరీ పాలు నాణ్యతలో అత్యుత్తమమైనవని ఇటీవల కేంద్ర పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ నివేదిక వెల్లడించింది. ఆయా రాష్ట్రాల డెయిరీలను, పాల రైతులను మాత్రమేగాక సహకార స్ఫూర్తిని, ఫెడరల్ వ్యవస్థనూ కాపాడుకోవాలి. అందుకు మోడీ సర్కారు నిరంకుశ చర్యలను ప్రతిఘటించక తప్పదు.

మహనీయుని మాట

గర్వపడాల్సింది ధనవంతులైనప్పుడు కాదు.
ఆ డబ్బు పేదలకు ఉపయోగపడినప్పుడు.
- జవహర్‌లాల్ నెహ్రూ,
భారత ప్రథమ ప్రధాని.

Jawaharlal Nehru

జననం : 14.11.1889
మరణం : 27.5.1964

అప్పులు, ఆత్మహత్యల సుడిగుండంలో కౌలు రైతులు

విశ్లేషణ

వి. రాంభూపాల్

రాష్ట్రం మొత్తం సాగుభూమిలో సుమారు 49 నుండి 53 శాతం భూమిని కౌలు రైతులు సాగుచేస్తున్నారు. ఇందులో అత్యధికమంది సామాజికంగా వెనుకబడిన కులాలకు చెందిన భూమి లేని నిరుపేదలు. నకిలీ విత్తనాలు, ప్రకృతి వైపరీత్యాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, పెట్టుబడి ఖర్చులు, రుణ సదుపాయం, మార్కెటింగ్ సమస్యల్లాంటి వాటికి అదనంగా నగదు కౌలు చెల్లించాల్సి రావడం కౌలుదార్లు ఎదుర్కొంటున్న అదనపు సమస్య. పంటల రకాలను, నేల స్వభావాన్ని బట్టి కౌలు రేట్లు వుంటున్నాయి. ప్రభుత్వాల ద్వారా రైతులకు అందుతున్న పంట రుణాలు, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, రైతు బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, రైతు భరోసా....వంటి ఏ సహాయం వీరికి అందడంలేదు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు చేసి సాగు చేయాల్సిన పరిస్థితి వీరిది. కౌలుదార్ల రక్షణ పేరుతో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఏ ఒక్క పథకం వీరిని ఆదుకోవడంలేదు. అందువల్ల సొంత భూమి కలిగిన రైతుల సేద్యం ఖర్చుల కంటే కౌలు రైతుల ఖర్చులు దాదాపు రెట్టింపు అవుతున్నాయి. దీనితో కౌలుదార్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తమకున్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోయి భూమి లేని నిరుపేదల్లో కలుస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అత్యధికం కౌలు రైతులవే. ఈ వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాలకు, పాలకులకు తెలియనివి కావు. అయినా కౌలు రైతులను వారు సరైన పద్ధతుల్లో ఆదుకోకపోవడం వెనుక పాలక వర్గాల సామాజిక, రాజకీయ ప్రయోజనాలు వున్నాయి.

> కౌలుదార్ల రక్షణ పేరుతో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఏ ఒక్క పథకం వీరిని ఆదుకోవడంలేదు. అందువల్ల సొంత భూమి కలిగిన రైతుల సేద్యం ఖర్చుల కంటే కౌలు రైతుల ఖర్చులు దాదాపు రెట్టింపు అవుతున్నాయి. దీనితో కౌలుదార్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తమకున్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోయి భూమి లేని నిరుపేదల్లో కలుస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అత్యధికం కౌలు రైతులవే. ఈ వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాలకు, పాలకులకు తెలియనివి కావు. అయినా కౌలు రైతులను వారు సరైన పద్ధతుల్లో ఆదుకోకపోవడం వెనుక పాలక వర్గాల సామాజిక, రాజకీయ ప్రయోజనాలు వున్నాయి.



గుర్తింపునకు నోచుకోని కౌలు రైతులు

రాష్ట్రంలో ఎంతమంది కౌలు రైతులు ఉన్నారో ప్రభుత్వం దగ్గర ఖచ్చితమైన లెక్కలు లేవు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వాలంటీర్ వ్యవస్థ వాటి ద్వారా పరిపాలన వ్యవస్థను గ్రామ కేంద్రంగా మార్చామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు కౌలు రైతులను గుర్తించడం పెద్ద కష్టమా? కౌలు రైతులను గుర్తిస్తే వారికి గుర్తింపు కార్డులు అందుతాయి. తద్వారా పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట నష్టపరిహారాలు, రైతు భరోసా సహాయాలు అందే అవకాశాలు వుంటాయి. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు ఆరు లక్షల మంది వుండగా, మొత్తం కౌలుదార్లలో కోస్తా జిల్లాల్లోనే సుమారు 78 శాతం మంది వున్నారు. పూర్తిగా వర్షం మీద ఆధారపడిన రాయలసీమ జిల్లాల్లో కూడా కౌలు రైతులు పెరుగుతున్నారు. రైతు స్వరాజ్య వేదిక అంచనా ప్రకారం రాష్ట్రంలో కౌలు సాగుచేస్తున్న వారిలో 50 శాతం మంది భూమి లేని నిరుపేదలు కాగా, ఎకరం లోపు స్వంత భూమి వున్నవారు 35 శాతం మంది. అంటే మొత్తం కౌలురైతుల్లో 85 శాతం మంది నిరుపేదలు. వీరిలో 89 శాతం మంది బిసి, ఎస్సీ కుటుంబాల వారు. వీరిని చిత్తశుద్ధితో ఆదుకోకుండా సామాజిక న్యాయం గురించి, వ్యవసాయం గురించి, రైతు భరోసా గురించి, నగదు బదిలీ గురించి ఎంత చెప్పినా ప్రయోజనం ఏమిటి?

రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నట్లుగా వివిధ అంచనాలు చెబుతుంటే ప్రభుత్వ అనుకూల మీడియా ఏజెన్సీలు 2021లో 16 లక్షల 483 మంది కౌలుదార్లు వున్నట్లు అంచనా వేశాయి. వీరందరికి గుర్తింపు కార్డులు ఇస్తామని, పంట రుణాలు అందివ్వడంతో పాటు, పంట నష్టపరిహారం వాస్తవ సాగుదార్లకు అందేలా చేస్తామని గత ఎన్నికల ముందు వైసిపి నేత ప్రస్తుత ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం కౌలుదార్లకు సరైన న్యాయం చేయలేకపోయామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. తర్వాతనైనా కౌలుదార్లకు న్యాయం చేసింది లేదు. పాలకుల లెక్కల ప్రకారం 16 లక్షలకు పైగా వున్న కౌలుదార్లలో కేవలం 4,87,000 మందికి గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) ఇవ్వాలని 2021లో లక్ష్యం పెట్టుకొని, లక్ష్యంలో సగం మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేక పోయారు. చిత్తూరు జిల్లాలో 1 శాతం, అనంతపురంలో 2 శాతం, శ్రీకాకుళంలో 6 శాతం, కడప జల్లాలో 14 శాతం కౌలుదార్లకు మాత్రమే ఈ కార్డులు అందాయి. ఈ లెక్కన 16 లక్షల మందికైనా గుర్తింపు కార్డులు అందాలంటే మరో పుష్కర కాలం ఎదురుచూడాలి. ఈ కార్డులు పొందిన వారిని సామాజిక తరగతుల వారీగా పరిశీలిస్తే వాస్తవాలు మరింత ఆశ్చర్యం కలిగిస్తాయి. కౌలుదార్లలో 29 శాతం మంది ఓ.సి లు వుండగా సిసిఆర్‌సి కార్డులు పొందినవారిలో వీరు 41 శాతంగా వున్నారు. కౌలుదార్లలో 40 శాతం మంది బి.సి లు వుంటే 28 శాతం మంది మాత్రమే పొందారు. కోస్తా జిల్లాల్లో భూ యజమానులు వాస్తవ సాగుదార్లకు కాకుండా సాగులో లేని తమ బంధువులకు, తమ సామాజిక వర్గానికి చెందిన వారికి సిసిఆర్‌సి కార్డులు ఇప్పించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ ధోరణి ఒక్క కోస్తా జిల్లాల్లోనే కాదు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కొనసాగుతుంది.

పంట రుణాల్లో కౌలు రైతులకు ద్రోహం

2019-20 నుండి 2021-22 వరకు రాష్ట్రంలో 307.20 లక్షల మంది రైతులకు రూ.4,37,828 కోట్లు వ్యవసాయ రుణాలుగా బ్యాంకులు ఇచ్చాయి. ఇందులో వాస్తవ సాగు ఆధారంగా కౌలుదార్లు పొందాల్సిన రుణాలు రూ. 2,32,914 కోట్లు. కాని కౌలు రైతులు పొందిన రుణాలు కేవలం రూ. 350 కోట్లు. పంటలు సాగు చేయని భూ యజమానులు సుమారు 2,32,564 కోట్ల రూపాయలు పంట రుణాలు పొందారు. వారిలో చాలామంది ఈ డబ్బుతో వ్యాపారాలు, కాంట్రాక్టులు, వడ్డీ వ్యాపారాలు, ప్రైవేటు విద్యాలయాలు, ఆసుపత్రుల లాంటివి నిర్వహిస్తూ భారీగా లాభపడుతున్నారు. కేంద్రం 2020-21లో రూ. 16.50 లక్షల కోట్ల పంట రుణాలు ఇచ్చినట్లు పార్లమెంట్‌లో ప్రకటించారు. ఈ సంవత్సరం రూ.18 లక్షల కోట్లు ఇస్తామన్నారు. దేశంలో సాగుదార్లలో 50 శాతం మంది కౌలు రైతులు వున్నారు. వీరికి అందే ప్రభుత్వ రుణ సదుపాయం నామమాత్రం. 67 వేల మంది కౌలుదార్లు వున్న అనంతపురం జిల్లాలో కేవలం 48 మందికి ఒక్కొక్కరికి సగటున రూ.29 వేల చొప్పున బ్యాంకు రుణాలు అందాయి. పంటలు సాగు చేయకుండా భూమి మీద యాజమాన్య హక్కు వుండడం వల్ల భూస్వాములు, ధనిక రైతులు ఒకవైపు కౌలుదార్ల నుండి నగదు కౌలు, మరోవైపు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి పంట రుణాలు, ప్రభుత్వాలు ప్రకటించే పంటల పరిహారం, రైతు భరోసా లాంటివి పొందుతున్నారు. ఈ డబ్బుతో కొందరు వివిధ వ్యాపారాలు చేస్తూ ముప్పేట లాభపడుతుంటే కౌలు రైతులు కుదేలవుతున్నారు.

పంట సాగు చేసిన వారికి పరిహారం అందదు

2019-20 నుండి 2022-23 వరకు రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల 30.86 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ మే నెలలో కురిసిన వర్షాలు, తీవ్ర గాలుల వల్ల 7 వేల హెక్టార్లలో పంటలు, రెండు వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని, ఇన్‌పుట్ సబ్సిడీ కోసం కనీసంగా రూ.288 లక్షలు అవసరమని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఈ నష్టంలో సగానికి పైగా కౌలుదార్లు నష్టపోయారు. భూమికి కౌలు చెల్లించడంతో పాటు, పంటల పెట్టుబడి, కుటుంబ శ్రమ మొత్తం కోల్పోయారు. అప్పుల భారం పెరిగిపోతుంది. ప్రభుత్వాలు ప్రకటించే పరిహారం, పంటల బీమా లాంటివి ఏవీ వీరి దరిదాపుల్లోకి రావడంలేదు. గత ప్రభుత్వం 2014-2019 వరకు సబ్సిడీ విత్తనాలకు, సున్నా వడ్డీకి, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, ధాన్యం కొనుగోలు కోసం మొత్తం రూ. 5,942 కోట్లు బకాయి పెట్టినట్లు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటిని చెల్లించడంతో పాటు, 2019 నుండి 2023 ఏప్రిల్ వరకు రూ. 1911.8 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు చెల్లించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి ఈ నెలలో ప్రకటించారు. ఇందులో వాస్తవ సాగుదార్లయిన కౌలు రైతులకు అందింది ఎంత? నిజమైన సాగుదార్లయిన కౌలురైతులకు ప్రభుత్వ సహాయం అందకపోతే వ్యవసాయం ఎలా బాగుపడుతుంది?

కౌలు రైతుల ఆత్మహత్యలు

2016 నుండి 2021 వరకు దేశవ్యాప్తంగా 63,722 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మన రాష్ట్రంలో 2020లో 889 మంది, 2021లో 1065 మంది అంటే 14.5 శాతం అదనంగా రైతులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు అధికార లెక్కల చెబుతున్నాయి. వాస్తవ పరిస్థితి ఇంతకు రెండింతలు వుంటుంది. అనంతపురం జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే గత నాలుగు సంవత్సరాల్లో 85 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వాస్తవ లెక్కల ప్రకారం సుమారు 294 మంది వున్నారు. పంటల పెట్టుబడి ఖర్చులు పెరగడం, గిట్టుబాటు ధరలు అందకపోవడం, ప్రభుత్వ రుణ సదుపాయం తగ్గిపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, కౌలు చెల్లింపులు ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా వున్నాయి. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు చెబుతున్న రూ.5 లక్షల పరిహారం వాస్తవ సాగుదార్లయిన కౌలు రైతులకు అందడంలేదు. వీరి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడమే కాక, ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి అనాథలుగా మారుతున్నారు.

చివరి సాగుదారుడు కౌలు రైతు

వ్యవసాయంలో చివరి సాగుదారులు కౌలు రైతులు. వ్యవసాయం మీద చివరి విశ్వాసాధారులు కూడా వీరే. స్వాతంత్ర్యానంతరం పాలకులు చేపట్టిన విధానాల వల్ల భూస్వాములు, ధనిక రైతులు గ్రామాల్లో భూములపై ఆధిపత్యం కొనసాగిస్తూనే పట్టణాలకు, నగరాలకు ఎగబాకి వ్యాపారులుగా, కాంట్రాక్టర్లుగా, వడ్డీ వ్యాపారులుగా, రియల్ ఎస్టేట్‌దారులుగా మారారు. వీరి పొలాలన్నీ కౌలుదార్లు సాగుచేస్తున్నారు. మధ్యతరగతి రైతుల్లో ఎక్కువ కాలం వ్యవసాయ కూలీల మీద ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందుతూ, వ్యవసాయం గిట్టుబాటు కాక సాగు పట్ల నిరాసక్తతతో వుంటున్నారు. వీరిలో కొందరి పిల్లలు ఐటి లాంటి ఉద్యోగాలు చేస్తూ ఎక్కువ మొత్తాలను ఆర్జిస్తుంటే, వీరు మాత్రం గ్రామాల్లో వుంటూ వ్యవసాయ భూములను కౌలుకు ఇవ్వడం, కౌలుదార్లకు అవసరమైన పంట పెట్టుబడులకు, ఇతర అవసరాలకు వడ్డీకి అప్పులు ఇస్తూ ధనిక రైతులుగా మారుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు తమకు వున్న కొద్ది పొలానికి తోడు కౌలు భూములు సాగు చేస్తూ గ్రామాలను వదలలేక, వ్యవసాయం తప్ప ఇంకో పనికి పోలేక, సామాజిక గౌరవం కోసం సాగు కష్టాల సుడిగుండంలో వున్నారు. కౌలు సేద్యం చేస్తున్న కౌలుదార్లను ఆదుకునే చర్యలు చిత్తశుద్ధితో చేపట్టకుండా వ్యవసాయాభివృద్ధి గురించి చెప్పేవన్నీ మోసపు మాటలుగా నిలిచిపోతాయి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు /

భీతి గొలిపే వాస్తవాలు

అభిప్రాయం

ప్రపంచం ఒక కుగ్రామంగా మారింది. మనుషులు పెట్టుబడి చదరంగంలో పావులుగా ఉపయోగించబడుతున్న సందర్భంలో...వాస్తవాలను అందించే అంతర్జాతీయ నివేదికలు, రిపోర్టులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో అన్వేషించి వివిధ దేశాల, ప్రాంతాల, జాతుల వాస్తవ పరిస్థితులను బహిర్గతం చేసే ప్రయత్నాలు చేస్తున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం, ఆక్స్‌ఫామ్ సంస్థ అందరి మన్ననలను పొందుతున్నాయి.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యు.ఇ.ఎఫ్) తాజాగా వెలువరించిన నివేదిక 'గ్లోబల్ రిస్క్ రిపోర్ట్ 2023' పలు ఆసక్తికర, ఆందోళనకర అంశాలను ప్రపంచం దృష్టికి తెచ్చింది. రానున్న రెండేళ్లలో ప్రపంచాన్ని అత్యంత ఎక్కువగా కుదిపేసేది జీవన వ్యయం ('కాస్ట్ ఆఫ్ లివింగ్') అని, రానున్న దశాబ్ద కాలంలో జీవన ప్రమాణాలను అత్యంత ప్రభావం చేసేది పర్యావరణ మార్పులు అని సోదాహరణలతో రిపోర్టులో పేర్కొన్నది. ఈ అంశాన్ని ఒకసారి నిశితంగా పరిశీలించి భారతదేశ ప్రజల సంపాదనలకు పోల్చి చూసినప్పుడు కొన్ని విషయాలు అర్థమవుతాయి. ఈ మధ్యకాలంలో కార్ల కంపెనీలకు సంబంధించిన రిపోర్టు ఒకటి వెలువడింది. దాని ప్రకారం చిన్న కార్లు, తక్కువ ధరకు లభించే కార్లకు గిరాకీ బాగా పడిపోయిందని, మధ్యతరగతి పైన అనగా ఎస్‌యువి (స్పోర్ట్ యుటిలిటీ వెహికిల్) రేంజ్ కార్ల గిరాకీ పెరిగిందని తెలిసింది. ధనవంతులు ధనవంతులుగా, పేదలు పేదలుగా మారే ప్రక్రియకు ఇది చక్కటి ఉదాహరణ. అనగా బాగా సంపాదిస్తున్న వారి సంపాదనలో విపరీతమైన పెరుగుదల ఉంటే, తక్కువ సంపాదిస్తున్న వారి సంపాదనలో తగ్గుదల ఉంది–అని నిరుడు ఆక్స్‌ఫామ్ సంస్థ ఇచ్చిన రిపోర్టును ఇది ధ్రువీకరిస్తున్నది. నిజానికి ఆర్థిక వ్యవస్థ సమతుల అభివృద్ధి సాధిస్తే చిన్న కారుల గిరాకీ పెరగాలి. తద్వారా పారిశ్రామిక అభివృద్ధి కూడా మరింత పెరుగుతుంది. అలా కాకుండా విలాసవంతమైన వస్తువుల వినియోగం పెరిగితే అది విశాల అభివృద్ధికి సూచిక కాదు. కోవిడ్ అనంతరం భారతదేశంలో గ్రామ స్థాయిలో ఆహార వస్తువుల వినియోగం పెరిగింది. దీనికి ప్రధాన కారణం వలసలు. పట్టణాల నుండి గ్రామాలకు తిరిగి వెళ్లడంతో అక్కడ ఆహార వస్తువుల వినియోగం పెరిగింది. అందుచేత వరల్డ్ ఎకనామిక్ ఫోరం అభిప్రాయ పడినట్లు రాబోయే రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ పెరిగే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది.

ఇక 30 ఏళ్ల నుండి అనేక దఫాలుగా అంతర్జాతీయ వేదికలపై వాగ్దానాలు కురిసినప్పటికీ పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలను తగ్గించే తక్షణ చర్యలు అభివృద్ధి చెందిన దేశాలలో

ఏమాత్రం కనిపించడం లేదు. అందుచేత విపరీతమైన పర్యావరణ మార్పుతో ప్రధానంగా ప్రభావితమయ్యేది ఆఫ్రికా, ఆసియా ఖండాల ప్రజలు. ఎందుకంటే వాతావరణ మార్పులు పారిశ్రామిక ఉత్పత్తులపై ప్రభావం చూపడమే కాకుండా ప్రజల ఆహార వినియోగం ప్రకృతి స్వావలంబన, సమైక్య జీవన విధానంపై కూడా ఎక్కువగా ప్రభావం చూపేవి ఈ ప్రదేశాలలోనే.

ఉపాధి సంబంధిత అంశాలపై ఆసక్తి గొలిపే రిపోర్టు ఇది. రానున్న ఐదేళ్లలో ప్రపంచంలోని మొత్తం ఉపాధుల్లో 23 శాతం మార్పులు చోటు చేసుకుంటాయని డబ్ల్యు.ఇ.ఎఫ్ అభిప్రాయపడింది. అనగా సగటున 23 శాతం ఉద్యోగాల్లో ఒడిదుడుకులు, తొలగింపులు, వేతన తగ్గింపులు, ఉపాధి సంబంధిత కాంట్రాక్టుల్లో మార్పులు వంటివి సంభవిస్తాయని తెలిపింది. అయితే ఈ రిపోర్టు వెలువడక ముందే గత ఏడాది ప్రపంచ దిగ్గజ సంస్థలు అనేకమంది ఉద్యోగులను రాత్రికి రాత్రి తొలగించాయి. లేదా పీస్ రేట్ సిస్టమ్ అనే విధానంతో పనులు పూర్తి చేయించుకునేలా అంగీకారాలు కుదుర్చుకోవడం మనం చూశాం. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే రానున్న కాలంలో 6.9 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని, 8.3 కోట్ల ఉద్యోగాలు తొలగించబడతాయని రిపోర్టు తెలుపుతోంది. దీన్ని చదివినప్పుడు ఒకింత గందరగోళంగా అనిపిస్తుండవచ్చు. కానీ వాస్తవం ఏమంటే మారుతున్న సాంకేతిక ఇతరత్రా కోణాల దృష్ట్యా ఇప్పుడున్న ఉద్యోగులు చేసే పనికి సరితూగే అవకాశం లేనందువల్ల 8.3 కోట్ల మందిని సంస్థలు తొలగించనున్నాయన్నమాట. వారి స్థానంలో 6.9 కోట్ల మందిని నియమించుకోనున్నారు. తొలగించబడనున్న ఈ 8.3 కోట్ల మంది, కుదిరితే తక్కువ స్థాయి ఉద్యోగాలను ఎంచుకోవడం లేదా మరోరకంగా కష్టపడటమే దారిగా కనిపిస్తున్నది. ఇది ఒక ఎత్తైతే రానున్న ఐదేళ్లలో మార్కెట్లోకి ఉపాధి వెతుక్కుంటూ వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నప్పటికీ కేవలం 6.9 కోట్ల మందికి మాత్రమే ఉపాధి లభించే అవకాశం ఉందని తెలుస్తుండటం చాలా ఆందోళన కలిగించే అంశం.

ఒక దశాబ్దం కిందట మన దేశంలో 10 లక్షల పైన ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు ఉంటే ఇప్పుడిది ఆరు లక్షలు ఉన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, డిఫెన్స్, రైల్వే ఉద్యోగాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది.

గత రెండు దశాబ్దాల కిందట విపరీతమైన ఆశావాహంతో ప్రవాహంలా దూసుకొచ్చిన సాఫ్ట్‌వేర్ రంగంలో నియామకాలు ఇప్పుడు బాగా తగ్గిపోయాయి. ఒక్క టిసిఎస్ కంపెనీ గత ఏడాది నాలుగు లక్షల ఉద్యోగులను నియమించుకుంటే ఈ ఏడు కేవలం ఎనభై వేల నియామకాలు మాత్రమే చేపట్టింది. "పెట్టుబడి– లాభదాయకమైన రిటర్న్" అనే కాన్సెప్ట్ అంతర్జాతీయంగా పెరిగింది. మానవాభివృద్ధిపై ఇన్వెస్ట్‌మెంట్ చేయడం లేదు. ఇటువంటి విధానాల వల్ల, ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాట్లను దేశాల ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. అందుకే ఈ రకమైన ఉపాధి లేమి సమస్య అన్ని దేశాలను పట్టి పీడించే అవకాశం ఉందని రిపోర్టు అభిప్రాయపడింది.

కోవిడ్ మహమ్మారి మిగిల్చిన అభద్రత, అంతం లేకుండా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ ఆహార, చమురు ధరలను స్థిమితం లేకుండా చేస్తున్నాయి. దాని ప్రభావం వల్ల అనేక దేశాలు రక్షణాత్మక చర్యలకు పాల్పడుతున్నాయని, ఇలాంటి రక్షణాత్మక చర్యల వలన సామాన్య ప్రజల జీవన స్థితి సన్నగిల్లి, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని రిపోర్టు సోదాహరణంగా వివరించింది. రక్షణాత్మక చర్యలతో పాటు తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటూ ఇతరుల ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నాలు ప్రపంచ దేశాల్లో రానున్న రోజుల్లో మరింత ముమ్మరం అవుతాయని ఈ రిపోర్టు తెలిపింది. వీటిని గమనిస్తే ప్రస్తుతం అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి అనేక దేశాల వ్యవహారాలు మనకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి.

ఈ నివేదికను అర్థం చేసుకున్న ప్రభుత్వాలు ప్రధానంగా దృష్టి పెట్టవలసింది ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాట్లపై. కొత్త స్టార్టప్‌లు, స్వయం ఉపాధి మార్గాలతో పాటు వృత్తి విద్యా విధానాలు అవలంభించడంతో దీన్ని అధిగమించే అవకాశం ఉంది.

- జి. తిరుపతయ్య
సెల్: 9951300016

మోడీ మూర్ఖత్వపు నిర్ణయం



ఆరున్నరేళ్ల క్రితం నవంబర్ 8వ తేదీ సాయంత్రం నాటకీయంగా టీవీ తెర మీద కనిపించిన ప్రధాని నరేంద్ర మోడీ అప్పటి 1000, 500 రూపాయల నోట్లను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాని తీసుకున్న ఆ బాధ్యతారహిత, మూర్ఖపు నిర్ణయం వల్ల ఎంత భయంకరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయో తలచుకుంటేనే నేటికీ ప్రజలు వణికిపోతున్నారు.

అప్పట్లో చలామణిలో ఉన్న మొత్తం నగదులో దాదాపు 90 శాతం 500, 1000 రూపాయల నోట్లే. ప్రధానమంత్రి చర్య ఫలితంగా మార్కెట్ నుండి భారీ మొత్తంలో నగదు మాయమైంది. నగదు కొరత కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ నిలిచిపోయింది. అంతేగాక ప్రజల రోజువారీ జీవితం స్తంభించింది. నోట్ల రద్దు తర్వాత వెంటనే...నరేంద్ర మోడీ కలలుగన్న 2000 రూపాయల నోటు మార్కెట్‌లోకి విడుదలైంది. ఈ నోట్ల రద్దుతో దేశం నుంచి నల్లధనం నిర్మూలించ బడుతుందని, నకిలీ ధనం సరఫరాను అరికట్టడం ద్వారా ఉగ్రవాదుల వెన్ను విరిచేస్తామని మోడీ తన టీవీ ప్రసంగంలో అన్నారు.

దీంతో అవినీతి కూడా అరికట్టవచ్చని అన్నారు. 2000 రూపాయల నోటును నేలమాళిగల్లో దాచిపెట్టినా పట్టుకునే సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేస్తామని సగర్వంగా చెప్పారు.

ఆరున్నరేళ్ల తర్వాత నరేంద్ర మోడీకి అత్యంత విశ్వాసపాత్రుడైన శక్తికాంత్ ఆధ్వర్యంలో 2000 రూపాయల నోటును రిజర్వ్ బ్యాంక్ రద్దు చేసింది. మోడీ ఈసారి టీవీ తెరపై తన ముఖం చూపించలేదు. ఆర్‌బిఐ ప్రకటన సమయంలో ఆయన దేశంలో కూడా లేరు. జపాన్ లోని హిరోషిమా వెళ్లారు.

ఈ మోసపూరిత చర్యల వల్ల వందలాది మంది ప్రజలు అకాల మరణం చెందడమే కాకుండా, మొత్తం భారతీయ జనాభా జీవితాలు దుర్భరంగా మారాయి. ఎన్నో వ్యాపారాలు మూతబడ్డాయి. లక్షలాది మంది ప్రజలు జీవనోపాధిని కోల్పోయారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ప్రజలు బాధలకు గురైన ఇటువంటి సందర్భం స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే లేదు. ఒక నియంత ఇష్టానుసారం చేసిన నిర్ణయం వల్ల భారత ప్రజలు ఈ విధంగా మూల్యం చెల్లించవలసి వచ్చింది.

నల్లధనం వ్యాపారులు నల్లధనం బస్తాల్లో దాచుకున్నారని, ఆ డబ్బంతా ఈ దెబ్బతో చిత్తు కాగితంగా మారుతుందనీ, మార్కెట్‌లో నకిలీ నోట్లు ఉండవనీ నోట్ల రద్దు సమయంలో చెప్పారు. ఉగ్రవాదులకు నగదు అందకుండా నిలిచిపోతుందన్నారు. తాము ప్రవేశపెడుతున్న 2000 రూపాయల నోటు నల్లధనంగా మారదన్నారు.

నిజానికి మోడీ కొత్త 2000 రూపాయల నోట్లను విడుదల చేసిన నెల రోజుల వ్యవధి లోనే వివిధ రాష్ట్రాల్లో, ముఖ్యంగా మోడీ రాష్ట్రమైన గుజరాత్‌లో నకిలీ 2000 నోట్లు బయటపడ్డాయి. మెల్లమెల్లగా దేశమంతటా నకిలీ 2000 రూపాయల నోట్లు విస్తరిస్తున్నాయి. అంతేకాకుండా ఎక్కడ చూసినా కోట్లాది రూపాయల 2000 రూపాయల నోట్లు బయటపడుతున్నాయి.

నల్లధనం నిల్వలో అత్యంత ఆకర్షణీయమైన, సౌకర్యవంతమైన నోటు 2000 రూపాయలు. ఈ పరిస్థితిలో ఆ నోటును రద్దు చేయాల్సి వచ్చింది. అయితే ఈ రద్దు ప్రకటన సమయంలో మోడీ ప్రజలకు కనిపించే ధైర్యం చేయలేకపోయారు. ఎందుకంటే ఆయన అనేక ప్రశ్నలను ఎదుర్కోవలసి వచ్చేది. ఇప్పటికైనా ఆయన సమాధానం చెప్పి తీరాల్సిందే. మోడీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక చర్యల్లో నోట్ల రద్దు ఒకటని ఇవాళ కాకపోతే రేపైనా అంగీకరించాల్సిందే.

/ 'గణశక్తి' సంపాదకీయం /

సత్యేంద్రజైన్‌కు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆప్ నేత, ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌కు ఎట్టకేలకు బెయిల్ లభించింది. వైద్య కారణాల రీత్యా ఆయనకు ఆరు వారాల పాటు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్. నరసింహలతో కూడిన వెకేషన్ బెంచ్ శుక్రవారం పేర్కొంది. జైన్ బెయిల్ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకునేముందు ఎయిమ్స్ వైద్యుల బృందం ఆయనకు పరీక్షలు జరిపేలా ఆదేశాలివ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తరపున సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు కోరగా, సుప్రీంకోర్టు తిరస్కరించింది. జైన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకునేందుకు అనుమతిస్తామని, అనుమతి లేకుండా ఢిల్లీని వీడి వెళ్లరాదని, చికిత్సకు సంబంధించిన అన్ని పత్రాలు సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను జులై 10కి వాయిదా వేసింది. గతేడాది మే 30న మనీలాండరింగ్ కేసులో ఆయనను ఇడి అరెస్ట్ చేసింది. జైన్ గురువారం తీవ్ర అస్వస్థతకు గురవడంతో ఆయన్ను హుటాహుటిన జయప్రకాశ్ నారాయణ ఆస్పత్రికి తరలించి ఐసియులో చికిత్స అందించారు. అరెస్ట్ అనంతరం ఆయన ఆస్పత్రి పాలు కావడం వరుసగా ఇది మూడోసారి.

'డామ్' వైరస్‌తో జాగ్రత్త : కేంద్రం

న్యూఢిల్లీ : ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో చొరబడుతున్న డామ్ వైరస్‌తో జాగ్రత్త అని కేంద్రప్రభుత్వం శుక్రవారం హెచ్చరించింది. ఫోన్లలోని కాల్ రికార్డులు, కాంటాక్ట్‌లు, హిస్టరీ, కెమెరా వంటి సున్నితమైన సమాచారాన్ని డామ్ వైరస్ హ్యాక్ చేస్తుందని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ శుక్రవారం తెలిపింది. ఈ వైరస్ 'యాంటీ-వైరస్' ప్రోగ్రామ్‌లను దాటుకుని ఆండ్రాయిడ్ ఫోన్లలో ప్రవేశిస్తుందని తెలిపింది. థర్డ్ పార్టీ వెబ్ సైట్లు, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసుకుంటున్న సమయంలో ఈ డామ్ వైరస్ ఫోన్లలోకి చొరబడుతుందని తెలిపింది. ఫోన్‌లోకి ప్రవేశించిన తరువాత భద్రతా తనిఖీని దాటుకుని సున్నితమైన డేటాను దొంగలించడానికి ప్రయత్నిస్తుందని తెలిపింది.

జనగణనలో ఆరు మతాలకే చోటు!

న్యూఢిల్లీ : వచ్చే జనగణనలో ఆరు మతాలకే చోటు కల్పించనున్నారు. తమ మతాన్ని కూడా చేర్చాలని వివిధ మతస్థుల నుంచి విజ్ఞప్తిలు వస్తున్నా.. కేవలం హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, సిఖ్, జైను మతాలనే లెక్కలోకి తీసుకోనున్నారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషాల్లో అనుసరించే సర్ణ, కర్ణాటకలో లింగాయత్‌ను జనగణనలోకి తీసుకోవాలని వీటిని అనుసరించే వారంతా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విజ్ఞప్తులను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. ఈ ఆరు మతాలు కాకుండా జనగణన ఫారంలో తాము అవలంబించే మతం పేరును అదనంగా రాసుకోవడానికి అనుమతిస్తారు. దీనికి ప్రత్యేకంగా కోడ్‌ను ఏర్పాటు చేయలేదు.

రాహుల్ గాంధీకి ఊరట

- పాస్‌పోర్టుకు ఎన్‌ఒసి జారీ చేసిన ఢిల్లీ కోర్టు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట లభించింది. సాధారణ పాస్‌పోర్టు కోసం మూడేళ్ల కాలానికి గాను ఢిల్లీ కోర్టు 'నో అబ్జెక్షన్ పత్రం (ఎన్‌ఒసి)'ని జారీ చేసింది. దీంతో రాహుల్ త్వరలో కొత్త పాస్‌పోర్టును పొందనున్నారు. ఇటీవల లోక్‌సభ అయనపై అనర్హత వేటు వేయడంతో.. తన దౌత్య హోదా పాస్‌పోర్టును అధికారులకు అప్పగించారు. దీంతో కొత్తగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాహుల్‌కు నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది.

తొమ్మిదేళ్ల పాలనపై 9 ప్రశ్నలు

- మోడీకి కాంగ్రెస్ సవాల్
- డాక్యుమెంట్ విడుదల

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రస్తుత కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ సవాల్ విసిరింది. కాంగ్రెస్.. ప్రధాని మోడీని తొమ్మిది ప్రశ్నలు అడగాలనుకుంటున్నదని ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ జైరాం రమేశ్ అన్నారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలపై '9 సంవత్సరాలు 9 ప్రశ్నలు' (నౌ సాల్, నౌ సవాల్) డాక్యుమెంట్‌ను విడుదల చేస్తున్నామని చెప్పారు. మోడీ నేతృత్వంలోని తొమ్మిదేళ్ల కేంద్ర ప్రభుత్వ పాలన దేశాన్ని వైఫల్యం, కష్టాలతో నింపిందని కాంగ్రెస్ విమర్శించింది. ప్రభుత్వం తానిచ్చిన హామీలను నెరవేర్చలేదనీ, దేశ ప్రజలు నిరుద్యోగం, జిఎస్‌టి, ద్రవ్యోల్బణం, నియంతృత్వ నిర్ణయాలు వంటి వాటిని భరించాల్సి వచ్చిందని తెలిపింది.

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. "2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని వాగ్దానం చేశారు. అందరికీ ఇంటి సౌకర్యం కల్పిఅస్తనన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి రూ.15 లక్షలు ఇస్తామన్నారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు" అని కాంగ్రెస్ పార్టీ గుర్తు చేసింది. గొంతెత్తితే నొక్కేస్తున్నారనీ, ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇవి 9 ఏళ్ల పాలనలో వైఫల్యాలు. ప్రజలు వారి(మోడీ ప్రభుత్వం) పట్ల విసుగు చెందారు. మోడీని, ఆయన అవినీతి ప్రభుత్వాన్ని తిరస్కరించిన కర్నాటక ఎన్నికలే దీనికి రుజువు. దక్షిణాది మొదలైన ఈ అసంతృప్తి దేశ మొత్తం వ్యాపిస్తుంది. ప్రజలు ఎదురు చూస్తున్నారు. సరైన సమాధానం ఇస్తారు" అని కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నది.

జగన్‌కు ముందే తెలుసు!

- వివేకా హత్య విషయం దర్యాప్తులో అదే తేలింది
- ఎవరి ద్వారా తెలిసిందనేది తెలియాల్సి ఉంది
- అవినాష్‌కు బెయిల్ ఇవ్వొద్దు
- కోర్టుకు సమర్పించిన అనుబంధ కౌంటర్‌లో సిబిఐ వెల్లడి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తన చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య విషయం బాహ్య ప్రపంచానికంటే ముందే అప్పటి ప్రతిపక్షనేత, నేటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి తెలుసునని సిబిఐ పేర్కొంది. న్యాయవర్గాల ద్వారా తెలిసిన సమాచారం మేరకు... వివేకా హత్య విషయం ఆయన పిఎ ఎంవి కృష్ణారెడ్డి బయటపెట్టక ముందే జగన్‌కు తెలిసిందనేది తమ దర్యాప్తులో తేలిందని హైకోర్టుకు సమర్పించిన అనుబంధ కౌంటర్‌లో సిబిఐ పేర్కొంది. వివేకా హత్య విషయం జగన్‌కు అవినాష్‌రెడ్డే చెప్పారా? లేదా ఇతరులెవరైనా చెప్పారా? అనేది దర్యాప్తులో తేలాల్సి ఉందని తెలిపారు. 'వివేకా హత్య వెనక భారీ కుట్ర జరిగిందనేది వాస్తవం. అందులో అవినాష్‌రెడ్డి పాత్ర కీలకం.

నిజం చెప్పేందుకు అవినాష్‌రెడ్డి సహకరించడం లేదు. హత్య జరిగిన రోజు అర్ధరాత్రి 12.27 గంటల నుంచి 1.10 గంటల వరకు అవినాష్ వాట్సప్ కాల్స్ మాట్లాడారు. ఎవరితో మాట్లాడిందీ వివరాలు సేకరించాం. విచారణకు హాజరు కావాలని నోటీసులిస్తే ఏవో కారణాలు చెప్పి తప్పించుకుంటున్నారు. అవినాష్‌ను అరెస్టు చేసేందుకు ఈ నెల 22న సిబిఐ బృందం కర్నూలు వెళ్లింది. అక్కడి పరిస్థితులను చూసిన తర్వాత శాంతిభద్రతల సమస్య రావొచ్చని అరెస్ట్ చేయకుండా ఆగాల్సి వచ్చింది. జూన్ 30లోగా వివేకా హత్య కేసు దర్యాప్తు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో విచారణ త్వరగా పూర్తి కావాలంటే అవినాష్‌రెడ్డిని కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉంది. ముందస్తు బెయిల్ ఇవ్వొద్దు' అని అనుబంధ కౌంటర్‌లో సిబిఐ అధికారులు పేర్కొన్నారు.

పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం ఇలా...

- రూ.75 నాణెం, స్మారక తపాలా బిళ్ల విడుదల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈనెల 28న ప్రారంభించనున్నారు. తెల్లవారుజామున హోమం, సర్వ మత ప్రార్థనలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఉదయం 9:30 గంటల కల్లా తొలి విడత ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తవుతుంది. హోమ వేదిక వద్దే తమిళనాడు తంజావూరు శైవ మత పెద్దలు చోళుల రాజదండమైన సెంగాల్‌ను ప్రధాని నరేంద్ర మోడీకి అందజేస్తారు. లోక్‌సభ ఛాంబర్‌లో స్పీకర్ కుర్చీ వద్ద సెంగాల్ ప్రతిష్ఠిస్తారు. రెండో భాగం రాజ్యసభ ఛాంబర్‌లో జాతీయ గీతాలాపనతో మధ్యాహ్నం ప్రారంభమవుతుంది. పార్లమెంట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసే పందిరిలో సంప్రదాయ పూజలు, హోమంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇందులో మోడీ, ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయన్ సింగ్, మాజీ ప్రధాని హెచ్‌డి దేవగౌడ, సీనియర్ మంత్రులు పాల్గొంటారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్‌కర్ తరపున అభినందన సందేశాన్ని హరివంశ్ చదివి వినిపిస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ లిఖితపూర్వక సందేశాన్ని సభలో వినిపిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రూ.75 నాణేన్ని, ఒక స్మారక తపాలా బిళ్లను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. కార్యక్రమాన్ని ముగిస్తూ లోక్‌సభ సెక్రటరీ జనరల్ 'ఓట్ ఆఫ్ థాంక్స్' చెబుతారు.పార్లమెంటు భవనం ప్రధాన ఆర్కిటెక్ట్ బిమల్ పటేల్, పారిశ్రామికవేత్త రతన్ టాటా, పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. అన్నాడిఎంకె, అప్నాదళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, శివసేన షిండే వర్గం, ఎన్‌పిపి, ఎన్‌పిఎఫ్, ఎన్‌డిపిపి, ఎస్‌కెఎం, ఎంఎన్‌ఎఫ్, జెజెపి, ఎజెఎస్ యు, ఆర్‌ఎల్జెపి, ఐఎంకెఎంకె, తమిళ్ మానిల కాంగ్రెస్, ఎల్జెపి, ఎస్ఎడి, వైసిపి, టిడిపి, బిజెడి, బిఎస్‌పి పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొంటాయి.

ప్రతి భారతీయుడూ గర్వించేలా ఉంటుంది : మోడీ ట్వీట్

కొత్త పార్లమెంట్ భవనం ప్రతి భారతీయుడు గర్వపడేలా ఉంటుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. కొత్తగా నిర్మించిన కాంప్లెక్స్ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 'మై పార్లమెంట్ మై ప్రైడ్' హ్యాష్‌ట్యాగ్‌తో సొంత వాయిస్ ఓవర్‌తో సోషల్ మీడియాలో షేర్ చేయాలని ప్రజలను కోరారు.

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంపై పిటిషన్‌ను తిరస్కరణ

నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేత ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. అడ్వకేట్ జయ సుకిన్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శుక్రవారం న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నరసింహ ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్‌ను ఎందుకు దాఖలు చేశారో తమకు తెలుసునని పేర్కొంది. దీనిని రాజ్యాంగంలోని అధికరణ 32 ప్రకారం విచారణ జరిపేందుకు నిరాకరించింది. రాజ్యాంగంలోని అధికరణ 79 ప్రకారం దేశానికి కార్యనిర్వాహక అధిపతి రాష్ట్రపతి అని పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం సరికాదని, ఆదివారం జరిగే పార్లమెంటు భవన ప్రారంభోత్సవం చట్ట ప్రకారం జరగడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించకుండా రాష్ట్రపతిని లోక్‌సభ సచివాలయం, కేంద్ర ప్రభుత్వం అవమానించాయన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తూ, ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతిస్తే, దానిని తిరిగి హైకోర్టులో దాఖలు చేస్తారన్నారు. దీంతో ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

నేడు నీతి ఆయోగ్ సమావేశం

- పలువురు సిఎంల గైర్హాజరు!

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నీతి ఆయోగ్ 8వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నేడు (శనివారం) జరగనుంది. ప్రగతి మైదాన్‌లోని కొత్త కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సమావేశానికి నీతి ఆయోగ్ చైర్మన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొంటారు. ఎక్స్-అఫీషియో సభ్యులుగా కేంద్ర మంత్రులు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. 'వికసిత్ భారత్ ఏ 2047: టీమ్ ఇండియా పాత్ర' అనే అంశంపై సమావేశంలో చర్చిస్తారు. ఈ సమావేశంలో వికసిత్ భారత్ ఏ 2047, ఎంఎస్ఎంఇలపై ఒత్తిడి, మౌలిక సదుపా యాలు, పెట్టుబడులు, అనుసరణలను తగ్గించడం, మహిళా సాధికారత, ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్యాభివృద్ధి, అభివృద్ధి, సామాజిక మౌలిక సదుపాయాల కోసం గతి శక్తి సహా ఎనిమిది ప్రముఖ ఇతివృత్తాలపై చర్చ జరుగుతుంది.

ఈ సమావేశాన్ని తెలంగాణ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు కె.చంద్రశేఖర్ రావు, మమతా బెనర్జీ, భగవంత్ మాన్, అరవింద్ కేజ్రీవాల్ బహిష్కరించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, కాంగ్రెస్ పాలిత కర్ణాటక, రాజస్థాన్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా గైర్హాజరయ్యే అవకాశం ఉంది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి హాజరు కావడం లేదు. ఆయన తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరుకానున్నారు. బిజెపియేతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, నవీన్ పట్నాయక్ హాజరయ్యే అవకాశాలున్నాయి.

రష్యా సాయం కోరిన జర్మనీ

- పుతిన్‌కు షల్జ్ ఫోన్
- ఆర్థిక మాంద్యం నుంచి బయటపడే యత్నం



బెర్లిన్: ప్రపంచంలో నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ, యూరప్‌లో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న జర్మనీ ఆర్థిక మాంద్యంలో చిక్కుకుంది. దీని నుంచి బయటపడేందుకు తన విరోధి అయిన రష్యా సాయాన్ని కోరింది. రష్యా నుంచి చౌకగా వచ్చే ఇంధనం, గ్యాస్‌ను కాలదన్నుకుని అమెరికా వెంట వెళ్లిన జర్మనీ దానికి భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తోంది. ఉక్రెయిన్‌ను అడ్డం పెట్టుకుని అమెరికా నేతృత్వంలో నాటో దళాలు రష్యాపై యుద్ధం సాగిస్తున్నాయి. దీంతో రష్యాకు కోపం వచ్చి యూరోపియన్ యూనియన్‌కు గ్యాస్ సరఫరాలను తగ్గించేసింది. దీని పర్యవసానంగా జర్మనీలో ఇంధన ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. ఇది ద్రవ్యోల్బణానికి రెక్కలు తెచ్చింది. ప్రజల జీవన ప్రమాణాలు దిగజారాయి. 2023 మొదటి త్రైమాసికంలో జర్మనీ ఆర్థిక వృద్ధి రేటు 0.3 శాతం పతనాన్ని చవి చూసింది. 2022లో ఇదే కాలంలో 0.15 శాతం పతనాన్ని చవి చూసింది. ఆర్థిక మాంద్యంలోకి అంతకంతకూ జారుతుండడంతో చౌకగా దొరికే రష్యా చమురు, గ్యాస్ కోసం తహతహలాడుతోంది. ఈ నేపథ్యంలోనే జర్మన్ చాన్సలర్ షల్జ్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసి ఈ గండం నుంచి తమను గట్టెక్కించాలని కోరాడు. నాటో, రష్యా మధ్య ఘర్షణను పరిష్కరించేందుకు జర్మనీ తన వంతు కృషి చేస్తుందన్నాడు. త్వరలో రష్యా అధ్యక్షునితో చర్చలకు వెళ్తానని ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జర్మనీ నేత తెలిపారు. చివరిసారిగా ఈ ఇరువురు నేతల మధ్య సంభాషణ గత ఏడాది డిసెంబరులో జరిగింది. ఉక్రెయిన్ నుంచి రష్యన్ దళాలను వెనక్కి తీసుకోవాలని పుతిన్‌ని షల్జ్ కోరడంతో జర్మనీ, రష్యా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

వెనిజులా కమ్యూనిస్టు పార్టీ పై దాడికి గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ ఖండన

- వెనిజులా రాయబార కార్యాలయానికి నిరసన లేఖ

ఏథెన్స్: వెనిజులా కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా మదురో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గ్రీస్ కమ్యూనిస్టు పారీ (కెకెఇ) ఖండించింది. గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ నేత నికోలో అలవానోస్, అంతర్జాతీయ సంబంధాల విభాగం చూసే పార్టీ కేంద్రకమిటీ సభ్యులు అరిస్ ఎవాంజెలిడిస్‌లతో కూడిన ప్రతినిధి బృందం శుక్రవారం నాడిక్కడి వెనిజులా రాయబార కార్యాలయాన్ని సందర్శించి, దౌత్యాధికారి ఫ్రెడ్డీ జీసస్ ఫెర్నాండెజ్ టోరెస్‌కు ఈ మేరకు ఒక నిరసన లేఖను అందజేసింది. వెనిజులాలో పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నామని, వెనిజులాపై సామ్రాజ్యవాదులు దాడులకు దిగినప్పుడు, ఆంక్షలు విధించినప్పుడు వాటిని ఖండిస్తూ, వెనిజులా ప్రజలకు ఎప్పటికప్పుడు సంఘీభావం తెలియజేస్తూ వస్తున్నామని ఆ లేఖలో పేర్కొంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదుల చేతిలో తోలు బొమ్మ జువాన్ గైడో సాగించిన కుట్రలను నిర్ద్వంద్వంగా ఖండించామని, ఇటీవల కాలంలో వెనిజులా కమ్యూనిస్టు పార్టీ (పిసివి)కి వ్యతిరేకంగా సాగుతున్న ప్రచారం తమను ఆందోళనకు గురిచేసిందని పేర్కొంది. ఇటీవల కాలంలో వెనిజులా కమ్యూనిస్టు పార్టీ పదహారవ మహాసభ ఎన్నుకున్న నాయకత్వాన్ని నేరంగా పరిగణించి, నిషేధించే అన్ని ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ ఆ లేఖలో డిమాండ్ చేసింది. కెకెఇతో బాటు అంతర్జాతీయ స్థాయిలో పలు కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలు వెనిజులా కమ్యూనిస్టు పార్టీకి తమ సంఘీ భావాన్ని తెలియజేశాయి. కమ్యూనిస్టు వ్యతిరేక పీడనను తమ శక్తి మేరకు వ్యతిరేకిస్తామని ప్రకటించాయి. కెకెఇ లేఖతోబాటు ప్రపంచ నలుమూలల నుండి 53 కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలు సంతకం చేసిన సంయుక్త ప్రకటనను కెకెఇ వెనిజులా రాయబార కార్యాలయానికి అందజేసింది.



జార్జ్ ఫ్లాయిడ్ 3వ వర్ధంతి సందర్భంగా న్యూయార్క్‌లో నివాళి

జార్జ్ ఫ్లాయిడ్‌కు ప్రపంచవ్యాప్త నివాళి

న్యూయార్క్ : అమెరికా తెల్లజాతి పోలీసుల దురహంకారానికి, కర్కశత్వానికి బలైన నల్ల జాతీయుడు జార్జ్ ఫ్లాయిడ్ 3వ వర్ధంతి సందర్భం గా ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. 2020 మేలో జార్జ్ ఫ్లాయిడ్ మెడపై శ్వేత జాతి పోలీసు డెరెక్ చౌవిన్ తొమ్మిది నిమిషా లు పాటు తన మోకాలిని నొక్కి పట్టి ఉంచడంతో ఫ్లాయిడ్ మరణించాడు. 'నాకు ఊపిరి అందడం లేదు' అని ఫ్లాయిడ్ ప్రాధేయ పడినా శ్వేత జాతి పోలీసు పట్టించుకోలేదు. చౌవిన్‌కు 22 ఏళ్ల ఆరు నెలల జైలు శిక్ష విధించారు. అతనికి సహకరించిన మరో ముగ్గురు పోలీసుల్లో ఇద్దరి పదవీకాలాన్ని తగ్గించారు. మూడో అధికారికి శిక్ష ఖరారు కాలేదు. ఫ్లాయిడ్ హత్య జరిగి మూడేళ్లు దాటినా జాత్యహంకారానికి వ్యతిరేకంగా అమెరికా చర్యలు తీసుకోకపోవడాన్ని అనేక మంది విమర్శిస్తున్నారు. ఫ్లాయిడ్ వర్ధంతి సందర్భంగా అనేక ప్రాంతాల్లో ఆయన చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించారు. కొవ్వొత్తులతో ప్రదర్శనలు నిర్వహించారు.

రూ.6,756.92 కోట్ల విద్యుత్ బకాయిలు ఇప్పించండి

- నిర్మలా సీతారామన్‌తో సిఎం జగన్ భేటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



న్యూఢిల్లీలో నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం జగన్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం నాడిక్కడ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై దాదాపు 40 నిమిషాల పాటు చర్చించారు. రాష్ట్రాన్ని విభజించిన తరువాత తెలంగాణ డిస్కంలకు ఎపిజెన్‌కో సరఫరా చేసిన విద్యుత్ రూ.6,756.92 కోట్ల బకాయిల అంశాన్నీ ప్రస్తావించారు. ఏపి జెన్‌కో ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఈ డబ్బు చాలా అవసరమని, జాప్యం లేకుండా వీలైనంత త్వరగా ఈ డబ్బు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ మీద కేంద్ర ప్రభుత్వం స్పెషల్ అసిస్టెన్స్ ఇచ్చేలా బడ్జెట్‌లో పొందుపరిచారని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టిందని తెలిపారు. స్కూళ్లలో నాడు - నేడు కింద ఇప్పటికే రూ.6 వేల కోట్లు ఖర్చుచేసిందని చెప్పారు. తొలిదశ కింద 15,717 స్కూళ్లలో నాడు-నేడు కూడా పూర్తయ్యిందని, ఆరో తరగతి నుంచి ఐఎఫ్‌పి ప్యానెల్స్ కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

ఆరోగ్య రంగంలో కూడా నాడు -నేడు కింద అనేక చర్యలు చేపట్టామని, విలేజ్ క్లినిక్స్ నుంచి టీచింగ్ ఆస్పత్రుల వరకూ నాడు-నేడు కింద పనులు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే దీనికోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తును ఈ కార్యక్రమాలు తీర్చిదిద్దుతాయని, వీటికోసం చేసిన ఖర్చును క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించి స్పెషల్ అసిస్టెన్స్‌ను వర్తింపజేయాలని కోరారు. శనివారం జరగనున్న నీతి ఆయోగ్ సమావేశానికి సిఎం హాజరవుతారు.

ICICI Home Finance

కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహా రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధరబయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	పోపూరి శివ మహేష్ (రుణగ్రహీత) పోపూరి శ్రీనివాసరావు (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHGTR00001374558	ఫ్లాట్ నం.311, డో.నం.51/1 శివ గ్రీన్ వ్యాలీ గోరంట్ల గుంటూరు-522034.	Rs. 35,01,260/- May 23, 2023	Rs. 34,16,875/- Rs. 3,41,690/-	June 23, 2023 11:00 AM-03:00 PM	July 04, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 03 జులై, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్న్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 03 జులై, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 03 జులై, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం యొక్క వివరణాత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 27 మే, 2023
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Bank

రిజిష్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్, వడోదర-390007
కార్పోరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వీధి నం.1, బేగంపేట, పట్టణం-హైదరాబాద్, రాష్ట్రం-తెలంగాణ, పిన్-500016

దిగువ రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజైషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత/హామీదారుడు/(లోను ఖాతా నంబర్) & చిరునామా	అమలుచేయబడిన సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	పంపబడిన నోటీసు తేది/నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	SPGTR00041542604/ అశోక్ కుమార్ వేముల/డో.నం.7 2 231 164 ఎ 1వ లైన్, దీనాదేవి కాలనీ వి ఆర్ పురం గుంటూరు, గుంటూరు-522002	SWIFT DZIRE/ VDI/ AP07EB4924	01-Oct-22 Rs. 84,894.16/-	02-03-2021
2.	LUGTR00041542452/అశోక్ కుమార్ వేముల/డో.నం.7 2 231 164 ఎ 1వ లైన్, దీనాదేవి కాలనీ వి ఆర్ పురం గుంటూరు, గుంటూరు-522002	SWIFT DZIRE/ VDI/ AP07EB4924	01-Oct-22 Rs. 8,09,944.71/-	02-03-2021
3.	LVGTR00038418771/బండి వెంకట కొండారెడ్డి/బండి శోభారాణి/డో.నం.15 14 83 42 5వ లైన్, రాహుల్ గాంధీ నగర్, గాంధీనగర్, ఎక్స్‌టెన్షన్ గుంటూరు కొత్తపేట, గుంటూరు, గుంటూరు-522001	AL 3118/ BODY/ BODY	15-Apr-23 Rs. 2,62,753.89/-	31-01-2021
4.	LVGTR00038418771/బండి వెంకట కొండారెడ్డి/బండి శోభారాణి/ డో.నం.15 14 83 42 5వ లైన్, రాహుల్ గాంధీ నగర్, గాంధీనగర్, ఎక్స్‌టెన్షన్ గుంటూరు కొత్తపేట, గుంటూరు, గుంటూరు-522001	AL 3118/ AL 3118/ AP39T7579	15-Apr-23 Rs. 40,73,224.25/-	31-01-2021
5.	LVVJW00038362270/భాస్కర లాజిస్టిక్స్ ప్రొప్రైటర్ భార్గవ్ చలసాని/చలసాని హారిక/62 2 33 చెన్నుపాటి రామకోటయ్య వీధి, పటమట లంక, విజయవాడ అర్బన్, వెంకటేశ్వరపురం, కృష్ణ, విజయవాడ-520010	LPS 4018/ LPS 4018/ KA04AB9372	15-Apr-23 Rs. 27,55,962.44/-	30-06-2022
6.	LVVJW00038362313/భాస్కర లాజిస్టిక్స్ ప్రొప్రైటర్ భార్గవ్ చలసాని/ చలసాని హారిక/62 2 33 చెన్నుపాటి రామకోటయ్య వీధి, పటమట లంక, విజయవాడ అర్బన్, వెంకటేశ్వరపురం, కృష్ణ, విజయవాడ-520010	BODY/ BODY/ BODY	15-Apr-23 Rs. 8,14,497.52/-	30-06-2022
7.	LQGTR00039479894/బొనిగళ్ల రాణి/బొనిగళ్ల రత్నకుమార్/3 2 పెదనందిపాడు వార్డు 3 పెద్దనందిపాడు పెద్దనందిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522235	R140LC-9/ R140LC-9/ ORGHYN317	15-Apr-23 Rs. 12,06,563/-	13-09-2022
8.	LUVJW00042096951చంద్రశేఖర్ రాజు కాకర్లపుడి/20-4/1-77 సుబ్బరాజు నగర్, న్యూ రాజరాజేశ్వరి పేట, విజయవాడ, కృష్ణ, పిన్ 520001, విజయవాడ-520001	I20 ASTA/ I20 ASTAASTA/ AP16FF2047	28-Oct-22 Rs. 6,88,813/-	31-07-2021
9.	LVGTR00036857711/దాసరి లక్ష్మి సింధూరి/దాసరి శ్రీనివాసరావు/ 5-92-39/15 శ్రీ త్రిపుర నిలయం 3వ లైన్, దేవ పురం కృష్ణ నగర్ పార్క్ ఎదురు గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522003.	BODY/ BODY/ BODY	21-Mar-23 Rs. 1,98,016.23/-	31-01-2021
10.	LVGTR00038426806/దాసరి లక్ష్మి సింధూరి/దాసరి శ్రీనివాసరావు/ 5-92-39/15 శ్రీ త్రిపుర నిలయం 3వ లైన్, దేవ పురం కృష్ణ నగర్ పార్క్ ఎదురు గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522003.	AL 3118/ AL 3118/ BODY	21-Mar-23 Rs. 2,46,423.87/-	31-01-2021
11.	LVGTR00038426815/దాసరి లక్ష్మి సింధూరి/దాసరి శ్రీనివాసరావు/ 5-92-39/15 శ్రీ త్రిపుర నిలయం 3వ లైన్, దేవ పురం కృష్ణ నగర్ పార్క్ ఎదురు గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522003.	BODY/ BODY/ BODY	21-Mar-23 Rs. 2,45,885.58/-	31-01-2021
12.	LQGTR00040778342/గోవింద రాజులు/ కో ప్రొప్రైటర్ దబ్బూరి సాంబశివరావు/దబ్బూరి రాజేశ్వరి/డో.నం.5 12, తురకపాలెం, గుంటూరు, గుంటూరు-522005	C-9/ C-9/ ORGSLIE331920	15-Apr-23 Rs. 29,61,216/-	11-01-2021
13.	UQGTR00041824370/గోవింద రాజులు/ కో ప్రొప్రైటర్ దబ్బూరి సాంబశివరావు/దబ్బూరి రాజేశ్వరి/డో.నం.5 12, తురకపాలెం, గుంటూరు, గుంటూరు-522005	C-9/ C-9/ ORGSLIE331920	15-Apr-23 Rs. 7,73,645/-	11-01-2021
14.	LAVJW00038649079/గుంటుపల్లి నాగరాజు/21-13-90 ఎఫ్/2 నేతాజి కాలనీ, మధురానగర్, 1వ లైన్, విజయవాడ, విజయవాడ-520011.	DZIRE/ VXI/ AP39M1159	19-Jan-23 Rs. 5,80,276.4/-	31-08-2020
15.	LAVJW00037149968/మెండు రోజ/2-01 నరేపాలెం సాలెంపాలెం, కోడూరు కోడూరు, కృష్ణ, మచిలీపట్నం-521328	DUSTER/ RXL 85 OPT/ AP16EY1424	19-Jan-23 Rs. 1,46,268.7/-	06-07-2021
16.	LQVJW00041305066/మిద్దె ఉర్వా/మిద్దె అంజిబాబు/5 104బి, చందర్లపాడు మండలం, పాత బెల్లం, కొండ వారి పాలెం, లింగాలపాడు, కృష్ణ, విజయవాడ-521182	EXCAVATOR/ JS205/ ORGJCB1920347	15-Apr-23 Rs. 24,10,820/-	29-09-2022
17.	LQVJW00041002042/మహమ్మదాలి షేక్/ 40 1 139 5 షాహ్ మంజిల్ మొహిద్దీన్ వీధి, అష్రఫ్ మెటర్నటీ హాస్పిటల్ లబ్బీపేట, విజయవాడ వెంకటేశ్వరపురం కృష్ణ, విజయవాడ-520010	EX200LC/ EX200LC/ ORGHYD270	07-May-22 Rs. 22,16,344/-	31-07-2021
18.	LQVJW00041002077/మహమ్మదాలి షేక్/ 40 1 139 5 షాహ్ మంజిల్ మొహిద్దీన్ వీధి, అష్రఫ్ మెటర్నటీ హాస్పిటల్ లబ్బీపేట, విజయవాడ వెంకటేశ్వరపురం కృష్ణ, విజయవాడ-520010	EX200LC/ EX200LC/ ORGHYD271	07-May-22 Rs. 22,43,702/-	31-07-2021
19.	LAVJW00039134099/ముద్దె శివయ్య/ డో.నం.32 41 13ఎ రెవెన్యూ కాలనీ, 47 వ లైన్, మాచవరం, విజయవాడ, విజయవాడ-520004.	Xcent/ SX 1.1 CRDi/ AP39AY9530	19-Jan-23 Rs. 6,16,480/-	30-11-2020
20.	LUVJW00042702858/నడకుడిటి శ్రావణ ప్రసాద్/ఎస్ఎఫ్ 1 శ్రీ లక్ష్మి నరసింహ ఎన్‌క్లేవ్, ఉడా కాలనీ, విజయవాడ-520015	CRETA/ 1.6 SX CRDI AUTO/ AP16EF4213	28-Dec-22 Rs. 9,08,260/-	14-07-2022

నోటీసు సర్వీసు ప్రత్యామ్నాయం కొరకు ముందడుగు వేయడమైనది. పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) నోటీసు యు/ఎస్. 13(2) ప్రకారం ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం నోటీసు యు/ఎస్.13(2) కింద 60 రోజుల లోపల చెల్లించని ఎడల నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

తేది: 26 మే, 2023,
ప్రదేశం: విజయవాడ.

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

తెలివైన ట్రిక్కి

రంగన్న సిటీ నుంచి ఒక ఆవును కొన్నాడు. దాని పేరు ట్రిక్కి. ఆవుల్లో కెల్లా చాలా ధైర్యవంతురాలు, తెలివైనది. ట్రిక్కి కొన్నాళ్లకు ఒక దూడకు జన్మనిచ్చింది. తర్వాత ఎప్పటిలాగే ట్రిక్కి అన్ని ఆవులతో కలిసి హెడ్ ఫోన్స్ పెట్టుకుని అడవిలోకి మేతకు వెళ్ళింది.

ట్రిక్కి పాటలు వింటూ మేతమేస్తుండగా, ఒక సింహం గట్టిగా గాండ్రిస్తూ అటువైపు వచ్చింది. సింహం రాకను గమనించిన ఆవులన్నీ అక్కడి నుంచి పారిపోయాయి. ట్రిక్కి పాటలు వింటూ ఎంజాయ్ చేస్తుండటం వల్ల సింహాన్ని గమనించలేదు. సింహం ట్రిక్కిని చూసి 'ఆహా! ఈరోజు నాకు మంచి భోజనం దొరికింది' అనుకుంటూ ట్రిక్కి ముందుకు వెళ్లి నిలబడింది. ట్రిక్కి సింహాన్ని చూసి...చిన్నగా నవ్వింది. తనని చూసి భయపడకపోగా... ఆవు ఎందుకు నవ్విందో సింహానికి అర్థం కాలేదు.

సింహం కోపంతో "ఎందుకు నవ్వుతున్నావ్?" అని అడిగింది.

అప్పుడు ట్రిక్కి 'నేనేమైనా పాత కాలపు ఆవునని అనుకుంటున్నావా? నిన్ను చూసి భయపడి పారిపోవడానికి' అంటూ తన మొబైల్ తీసి సింహాలను జూలో, సర్కస్లో ఎలా ఇబ్బంది పెడుతున్నారో చూపించింది. 'చూశావా! నీ జాతి వాళ్ళని ఎలా బంధించారో, నేను ఒక కాల్ చేస్తే నీ పరిస్థితి కూడా అంతేమరి! కాల్ చేయమంటావా?' అంది ట్రిక్కి. వెంటనే సింహం ట్రిక్కి కాళ్ళ మీద పడి 'దయచేసి అంత పని చేయొద్దు. నేనింకెప్పుడూ మీ జోలికి రాను' అని అక్కడినుంచి పారిపోయింది. ఇదంతా దూరం నుంచి గమనించిన ఆవులన్నీ ట్రిక్కి తెలివిని మెచ్చుకొని అభినందించాయి.

- ఎం.హర్షియ,
10వ తరగతి,
ఎం.తిమ్మాపురం, ఆదర్శ పాఠశాల,
మహానంది (మం), నంద్యాల జిల్లా.

ఫ్యాషన్

- సి. నిఖిలేశ్ రెడ్డి,
3వ తరగతి, మాంటిస్సోరి స్కూలు,
కర్నూలు.

- ఈ. పూజశ్రీత,
4వ తరగతి,
విస్సన్నపేట, ఎన్టీఆర్ జిల్లా.



నవ్వుకుందాం

టీచర్: టింకూ! మనుషులకు, జీవులకు తేడా ఏంటి చెప్పు?
టింకు : జీవులకు (కాకులు, చీమలు) ఏదైనా ఆహారం కనిపిస్తే తోటి స్నేహితులను పిలుస్తాయి. అన్నీ కలిసి పంచుకుని తింటాయి. అదే మనుషులైతే ఎవరికీ కనిపించకుండా, ఎక్కడ దాచిపెట్టాలా? అని ఆలోచిస్తారు.
టీచర్: ఆ : ......

- కోడే షారోన్ నాయుడు, ఇంటర్,
శ్రీ భవిష్య జూనియర్ కాలేజీ,
విజయవాడ, కృష్ణా జిల్లా.

బొమ్మలు



- అనన్య కాత్యాయని గుర్రం,
3వ తరగతి,
నలందా విద్యానికేతన్,
విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా.

-జి.చంద్ర కార్తీక్,
10వ తరగతి,
అమలి ఇంగ్లీషు మీడియం స్కూలు,
సత్యనారాయణపురం,
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీ కోసం

నిమ్మకాయ చెక్కకు నాలుగు లవంగాలు గుచ్చి దోమలు ఉన్న ప్రదేశంలో పెడితే దోమలు రావడం తగ్గుతుంది.



జీవన సౌరభం

ఉన్నతమైన ఆలోచనలతో, భావాలతో ఉన్నప్పుడే ధీరులుగాను, నాయకులుగాను తయారవుతారు.

JEEVANA

జీవన the family

ఆదర్శవంత సమాజం కోసం ...

'ఎప్పుడూ వంటగదిలో గడిపే అమ్మ ఎన్నో పనులు చకచకా చేసేస్తుంది. ఒకటా రెండా.. అమ్మ చేసే పనుల జాబితా చాలా పెద్దదే. ఒక కచ్చితమైన నిర్ణయంతో మహిళలు ఎంత కష్టమైన పనినైనా చాలా సులువుగా చేసేస్తార'ని నేను బలంగా నమ్ముతాను అంటున్నారు ఢిల్లీకి చెందిన అన్య విగ్ అనే 33 ఏళ్ల యువతి. బాల్యంలో అమ్మను చూసి ఆమెలో ఏర్పడిన ఈ అభిప్రాయం పెరిగి పెద్దదైన తరువాత మరింత బలపడింది. అయితే మహిళల శక్తి సామర్థ్యాలను తాను గుర్తించినవిధంగా ఈ సమాజం గుర్తించడం లేదన్న సంగతి అర్థమయ్యేందుకు ఎక్కువ సమయం పట్టలేదు. లింగ వివక్ష, మూసధోరణి, సాంప్రదాయ ముసుగులో ఆంక్షలు వంటివి మహిళల శక్తి సామర్థ్యాలను మరుగున పడేస్తున్నాయని స్పష్టమై ఆలోచనల్లో పడింది. ఆ క్షణాన తనలా సమాజం కూడా మహిళలను గుర్తించాలని లక్ష్యం పెట్టుకుంది. ఆ లక్ష్యంలో నుండే 'హర్ హక్' స్వచ్ఛంద సంస్థకు బీజం పడింది.

'చిన్నప్పటి నుండి సమాజాన్ని ప్రభావితం చేయాలని బలంగా నాటుకుపోయింది. అయితే ఏదైనా మంచి హోదా గల ఉద్యోగం పొందితే నా లక్ష్యం చాలా సులభంగా నెరవేరుతుందని భావించేదాన్ని. లాయర్, జర్నలిస్టు, పోలీసు ఇలా ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కలలుగన్నాను. కానీ అవేమీ అవసరం లేకుండానే సమాజాన్ని ప్రభావితం చేయగలనని నిదానంగా తెలుసుకున్నాను' అంటున్న ఆన్య 2018లో 'శ్రీరామ్ మహిళా కాలేజీ, ఢిల్లీ యూనివర్శిటీలో చేరిన దగ్గర నుంచీ తన చిరకాల కలను నెరవేర్చుకునే పనిలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

హర్ హక్ ఇలా ఏర్పడింది..

కాలేజీ మహిళల్లో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన తెచ్చేందుకు యునైటెడ్ నేషన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనిచేయడం ప్రారంభించారు. 'అది చాలా సులభం అని మొదట్లో భావించాను. కానీ చదువుకునే పిల్లల్లోనే రుతుక్రమంపై సరైన అవగాహన లేదు. పరిశుభ్రత పాటించాలంటే ముందు దాని గురించి తెలుసుకోవాలి. కాని అమ్మాయిలకు దానిపై ఎన్నో అనుమానాలు, భయాలు ఉన్నాయని నా పరిశీలనలో తెలిసింది. 2022 సెప్టెంబరు వరకు నేను ఆ ప్రోగ్రామ్‌లో పనిచేశాను. కాని నేను అనుకున్న లక్ష్యం పూర్తి కావాలంటే ఇది చాలదు. అందుకే సొంతంగా 'హర్ హక్' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించాను' అంటూ సంస్థ స్థాపనకు తనను ప్రేరేపించిన అంశాల గురించి ఆమె చెబుతున్నారు.

ఇలా పనిచేస్తోంది..

మూడు అంశాలపై ఈ సంస్థ పనిచేస్తోంది. రుతుక్రమ పరిశుభ్రత– అవగాహన, న్యాయం, ఆర్థిక అక్షరాస్యత వంటి మూడు అంశాలపై 'హక్' పనిచేస్తోంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఈ సేవలను మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజలను తమవైపు ఆకర్షించుకునేందుకు ప్రత్యుత్పత్తి, రుతుక్రమ అవగాహన, పరిశుభ్రత వంటి అంశాలను ఆటపాటల రూపంలో ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. 2021 మార్చి 8 నుండి 'గాళ్ అప్ రైజ్' పేరుతో స్కూళ్లల్లో శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేస్తున్నారు.

ఆర్థికంగా ఎదగాలని..

18 ఏళ్ల వయసు నుండి సంపాదించడం మొదలుపెట్టిన ఆన్య మహిళలు ఆర్థికంగా బలవంతంగా ఉండాలంటారు. ఇప్పటికీ చాలామంది మహిళలు ఆర్థిక విషయాలల్లో ఇంటి యజమానిపై ఆధారపడుతుంటారు. అది వారిని మరింత నియంత్రణలోకి నెట్టేస్తుంది. అందుకే ఆర్థికంగా ఎదిగి ఎవరికి వారే తమ భవిష్యత్తును నిర్దేశించుకోవాలి అంటారు. మహిళల ఆర్థిక పరిణతి కోసం 'హక్' తరఫున పర్సనల్ ఫైనాన్స్, బడ్జెటింగ్, టాక్స్ ప్లానింగ్, సైబర్ క్రైమ్స్, లైంగిక వేధింపుల చట్టాలు వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నారు.

'హర్ హక్' ద్వారా ప్రతి స్త్రీ తనను తాను నిర్మించుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. సమాజం ఆమెని గుర్తించాలి. ఈ ప్రయాణంలో ఎన్నో ఎదురుదెబ్బలు చూశాను. శానిటరీ ప్యాడ్లను పంచుదామని ఒక స్కూలుకు వెళితే ... వాళ్లు నిర్మొహమాటంగా మా ఆఫర్‌ను తిరస్కరించారు. ఆ విషయం బయటికి చెప్పేది కాదన్నది వారి అభిప్రాయం. ఇటువంటి ఎన్నో అనుభవాలు నా ప్రయాణంలో ఉన్నాయి. ప్రశంసలతో పాటు వాటిని కూడా స్వీకరించానే గాని నిరుత్సాహ పడలేదు. మహిళల కోసం ఆదర్శవంతమైన ప్రపంచాన్ని సృష్టించడమే నా లక్ష్యం. ఆ కలను నెరవేర్చుకోవడంలో 'హర్ హక్' ఓ చిన్న అడుగు' అంటున్న ఆన్య విగ్ ... ఇంకా మున్ముందుకు సాగాలని ఆశిద్దాం.

ప్రముఖ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా

టాలీవుడ్ నటుడు మహేశ్‌బాబు కూతురు సితార ఎప్పుడూ నెట్టింట్లో సందడి చేస్తూ ఉంటుంది. డైరెక్టర్ వంశీ పైడిపల్లి కూతురు ఆద్యతో కలిసి సొంతంగా ఓ యూట్యూబ్ చానెల్ కూడా నిర్వహిస్తోంది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సితార తాజాగా ప్రముఖ జ్యూవెలరీ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. ఇప్పటికే ముంబైలో మహేశ్–నమ్రతల సమక్షంలో సితారతో మూడు రోజుల పాటు యాడ్ షూట్ చేశారు. ప్రముఖ టెక్నీషియన్లు ఈ యాడ్ కోసం పనిచేసినట్లు సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన యాడ్ టీవీల్లో కనిపించనుంది. యాడ్‌లో పాల్గొన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, ప్రీమియం జ్యూవెలరీ బ్రాండ్‌ను ఆమోదించి అతిపెద్ద యాడ్ కాంట్రాక్ట్ పై సంతకం చేసిన మొదటి భారతీయ స్టార్ కిడ్‌గా సితార నిలిచింది.

31న మహేష్ సినిమా అప్డేట్ ..



మహేష్ బాబు–త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న ఎస్–ఎస్ఎంబి–28 చిత్రం నుండి తాజా అప్డేట్ ఒకటి బయటికి వచ్చింది. మే 31న కృష్ణ జయంతిని పురస్కరించుకొని ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఆ రోజు కృష్ణ నటించిన మోసగాళ్లకు మోసగాడు సినిమాను రీ రిలీజ్ చేస్తున్న విషయం తెల్సిందే. ఆ థియేటర్‌లోనే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. మహేష్ యుఫోరియా మొదలు అంటూ ఒక పోస్టర్ రిలీజ్ చేశారు. 'అమరావతికి అటు ఇటు..' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని 'హారిక అండ్ హాసిని' క్రియేషన్స్ బ్యానర్‌లో చినబాబు, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, శ్రీలీల నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కానుంది.

'టైగర్ 3' షూటింగ్ కంప్లీట్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ 'టైగర్ 3'. టైగర్ ఫ్రాంచైజీలో వస్తున్న ఈ చిత్రానికి మనీశ్ శర్మ దర్శకత్వం వహిస్తున్నాడు. కత్రినాకైఫ్ హీరోయిన్‌గా నటిస్తోంది. షారుఖ్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇటీవలే 'పులి గాయపడింది'.. అంటూ ట్వీట్ చేసి మేకర్స్ చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నట్టు హింట్ ఇచ్చేశాడు సల్లూభాయ్. ప్రస్తుతం సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. దీపావళి కానుకగా టైగర్ 3 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుందని మేకర్స్ ట్వీట్ చేశారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్నాడు. అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్‌ను కమాండ్ చేసే రా ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు.

ఓటీటీలో పిఎస్-2.. షరతులు వర్తిస్తాయి..

ఎటువంటి ప్రకటనా లేకుండానే అమెజాన్ ప్రైమ్‌లో గురువారం రాత్రి నుంచి పొన్నియన్ సెల్వన్–2 చిత్రం ప్రదర్శిస్తున్నారు. అన్ని భాషల్లోనూ అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఈ సినిమా చూడాలంటే కొంత రుసుము చెల్లించాల్సిందేనంటూ షరతు పెట్టారు. ప్రైమ్ మెంబర్ షిప్ ఉన్నా సరే అక్షరాలా రూ.399 కట్టాల్సిందే. క్యాష్ బ్యాక్ రూపంలో రూ.100 వెనక్కు ఇచ్చే ఆఫర్ ఉన్నా షో మొదలు పెట్టిన 48 గంటల్లోనే ఈ సినిమాను చూడాలి. ఆ తర్వాత లింక్ పనిచేయదు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాను పొన్నియన్ సెల్వన్ నవల ఆధారంగా మణిరత్నం తెరకెక్కించారు. విక్రమ్, కార్తి, జయం రవి, ఐశ్వర్య రాయ్, త్రిష వంటి స్టార్లు ఈ సినిమాలో నటించారు. ఏ.ఆర్ రెహమాన్ స్వరాలు అందించారు.

సస్పెండ్ చేయడం బాధాకరం : కరాటే కళ్యాణి

సినీ నటి కరాటే కళ్యాణిని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుంచి సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగువారి అభిమాన నటుడు ఎన్టీఆర్‌పై ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో 'మా' తనని సస్పెండ్ చేయడం చాలా బాధగా ఉందని కళ్యాణి అన్నారు. 'నేను ఒక మంచి కారణం కోసం పోరాటం చేస్తున్నా. అక్కడ ఎన్టీఆర్‌గారే కాదు, ఎవరున్నా అభ్యంతరం చెబుతా. ఎన్టీఆర్ నటనకు నేనూ అభిమానినే. న్యాయపరంగా పోరాడితే కోర్టే రెండుసార్లు స్టేను పొడిగించింది. వాళ్లు పిటిషన్ దాఖలు చేస్తే మార్పులు చేర్పులూ చేయడానికి వీల్లేదని చెప్పింది. ఆ పర్మిషన్ చెల్లదని కోర్టు వెల్లడించింది. ఈ వ్యవహారంతో 'మా' అసోసియేషన్‌కు సంబంధం లేదు. అయినా నన్ను సస్పెండ్ చేస్తూ లేఖ పంపారు. నాకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదు. నేను ఏ తప్పూ చేయలేదు. 'మా' తీసుకున్న నిర్ణయం చాలా బాధనిపించింది. బహుశా ఎవరి ఒత్తిడితోనైనా ఆ నిర్ణయం తీసుకున్నారేమో తెలియదు' అని కరాటే కళ్యాణి చెప్పుకొచ్చారు.

సెమీస్‌లో సింధు, ప్రణయ్

- కిదాంబి శ్రీకాంత్ పరాజయం
- మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్

కౌలాలంపూర్ : భారత స్టార్ షట్లర్, మాజీ వరల్డ్ నం.2 పి.వి సింధు ఫామ్‌లోకి దూసుకొచ్చింది. చైనా షట్లర్ జాంగ్ యి మాన్‌ను చిత్తు చేసిన తెలుగు తేజం మలేషియా మాస్టర్స్ టోర్నీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో 21-16, 13-21, 22-20తో పి.వి సింధు విజయం సాధించింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ స్టార్ షట్లర్ కెంటా నిషిమోటపై 25-23, 18-21, 21-18తో హెచ్.ఎస్ ప్రణయ్ అదరగొట్టాడు. మూడు గేముల మ్యాచుల్లో గెలుపొందిన సింధు, ప్రణయ్‌లు సెమీఫైనల్లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లో విఫలమయ్యాడు. 21-16, 16-21, 11-21తో ఇండోనేషియా షట్లర్ క్రిస్టియన్ చేతిలో పరాజయం పాలయ్యాడు. నేడు సెమీస్‌లో ఇండోనేషియా షట్లర్, ఏడో సీడ్ గ్రెగోరియ మారిస్క టన్‌జంగ్‌తో సింధు తలపడనుండగా.. క్వాలిఫయర్ క్రిస్టియన్‌తో ప్రణయ్ పోటీపడనున్నాడు.

సింధు అదిరెన్ : మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు దుమ్మురేపింది. చైనా షట్లర్ జాంగ్ యి మాన్‌ను చిత్తు చేసింది. 74 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో సింధు 2-1తో గెలుపొందింది. తొలి గేమ్‌లో సింధు తొలుత వెనుకంజ వేసింది. జాంగ్ యి మాన్ ఆరంభంలో ముందంజలో వేసినా.. 10-10 వద్ద తొలిసారి స్కోరు సమం చేసిన సింధు 11-10తో విరామ సమయానికి ఆధిక్యం దక్కించుకుంది. ద్వితీయార్థంలో ఎక్కడా వెనక్కి తగ్గని సింధు వరుస పాయింట్లు ఖాతాలో వేసుకుంది. 21-16తో అలవోకగా తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో జాంగ్ యి మాన్ పుంజుకుంది. 11-4తో విరామ సమయానికి భారీ ఆధిక్యంలో నిలిచిన జాంగ్ యి మాన్.. 21-13తో రెండో గేమ్‌ను గెల్చుకుంది. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. ఇక టైబ్రేకర్‌కు దారితీసిన మూడో గేమ్‌లో సింధు పైచేయి సాధించింది. 11-8తో ఆధిక్యంలో నిలిచిన సింధు..13-15తో లయ కోల్పోయింది. 20-17తో సింధు మ్యాచ్ పాయింట్ వద్ద నిలువగా.. జాంగ్ యి మాన్ గొప్ప ప్రతిఘటన చూపించింది. వరుసగా మూడు సార్లు మ్యాచ్ పాయింట్ కాచుకుని 20-20తో స్కోరు సమం చేసింది. చివర్లో వరుసగా రెండు పాయింట్లు నెగ్గిన సింధు 22-20తో మూడో గేమ్‌ను, సెమీఫైనల్స్ బెర్త్‌ను సొంతం చేసుకుంది.

పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ మారథాన్ పోరాటం చేశాడు. జపాన్ షట్లర్ కెంటా నిషిమోటను మూడు గేముల్లో జయించాడు. 91 నిమిషాల సాగిన క్వార్టర్‌ఫైనల్లో భారత షట్లర్ 2-1తో విజయం సాధించాడు. ఆద్యంతం ఆధిక్యం చేతులు మారుతూ ఉత్కంఠగా సాగిన తొలి గేమ్‌ను సూపర్ టైబ్రేకర్‌లో ప్రణయ్ 25-23తో సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్ 21-18తో నిషిమోట నెగ్గగా.. నిర్ణయాత్మక మూడో గేమ్‌ను ప్రణయ్ 21-13తో అలవోకగా గెలుపొందాడు. క్వార్టర్స్‌లో మెరుపు విజయం సాధించిన హెచ్.ఎస్ ప్రణయ్ నేడు సెమీస్‌లో ఇండోనేషియా షట్లర్ క్రిస్టియన్ (క్వాలిఫయర్)తో ఢీకొట్టనున్నాడు. మరో క్వార్టర్స్ పోరులో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్‌పై 16-21, 21-16, 21-11తో క్రిస్టియన్ విజయం సాధించాడు.

బంగారు పతకం తేవాలి

- ఖోఖో కోచింగ్ క్యాంపు ప్రారంభోత్సవంలో మంత్రి రోజా

ప్రజాశక్తి–పంగులూరు (బాపట్ల జిల్లా)

గోవా గడ్డపై ఆంధ్ర వాడి సత్తా చూపాలని, మనమేంటో మన ఆట ఏంటో భారతదేశం మొత్తం తెలిసే విధంగా ఆడి.. బంగారు పతకం తీసుకురావాలి.. మన లక్ష్యం బంగారు పతకం.. మన ధ్యేయం బంగారు పతకం కావాలని ఖోఖో క్రీడాకారులనుద్దేశించి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. 37వ జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖోఖో పురుషుల జట్టుకు కోచింగ్ క్యాంపును బాపట్ల జిల్లా పంగులూరులో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. పంగులూరులో జరుగుతున్న ఖోఖో కోచింగ్ క్యాంపుకు రూ. 41 లక్షలు మంజూరు చేశామని, ఇప్పుడు రూ.20 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. ఖోఖో క్రీడ ద్వారా జాతీయ స్థాయిలోనే గుర్తింపు పొందిన పంగులూరు గ్రామానికి త్వరలో ఇండోర్ స్టేడియం మంజూరు చేస్తామని, తానే శంకుస్థాపన చేస్తానని చెప్పారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, స్పోర్ట్స్ అథారిటీ ఎండి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ఫైనల్‌కు గుజరాత్

- ముంబయిపై ఘనవిజయం

అహ్మదాబాద్ : ఐపిఎల్ 16లో డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌పై 62 పరుగుల తేడాతో గుజరాత్ ఘన విజయం సాధించింది. గుజరాత్ విధించిన 234 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో మంబయి 18.2 ఓవర్లలో 171 పరుగులకే ఆలౌటయింది.

లక్ష్య ఛేదనలో ముంబయి ఓపెనర్లు ఇద్దరూ నిరాశపర్చారు. సూర్య కుమార్ యాదవ్ (61 పరుగులు, 38 బంతుల్లో రెండు సిక్స్‌లు, ఏడు ఫోర్లు)తో కొద్ది సేపు పోరాటం చేశాడు. తిలక్ వర్మ (43 పరుగులు), గ్రీన్ (30) మినహా మిగిలిన బ్యాటర్లు పూర్తిగా నిరాశపర్చారు. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 233 పరుగులు భారీ స్కోరు చేసింది. జట్టులో శుభ్‌మన్ గిల్ శతకంతో (129 పరుగులు, 60 బంతుల్లో 10 సిక్స్‌లు, ఏడు ఫోర్లు) అదరగొట్టాడు. ఆదివారం చెన్నై, గుజరాత్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68